## మహాశివరాత్రి జాతరకు రావాలని సిఎంకు ఆహ్వానం



16లో..


# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

బుధవారం 19, ఫిబ్రవరి 2025 | 16 పేజీలు




# యూరియా కొరత..

- కొద్ది రోజులుగా రైతులు ఇబ్బందులు
- ఎక్కువ రేటుకు విక్రయాలు
- ఒక్కో యూరియా బస్తాకు 30 నుండి 50 రూపాయల వసూలు
- యూరియా బస్తా కొంటే బయోఫర్టిలైజర్ కొనాల్సిందే
- జిల్లాలో వరి పంటకు బదులు మొక్కజొన్న ఎక్కువ సాగు
- యూరియా కొరత ఏర్పడ్డ వైనం
- మూడు రోజుల నుండి16 వేల మెట్రిక్ టన్నుల యూరియా రాక
- దుకాణాలు దారులు యూరియా బ్లాక్ చేస్తున్న వైనం



2లో..

జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త: ఎండనక వాననక అరుగాలం శ్రమిస్తున్న రైతు పంటలకు యూరియా అవసరం కాగా అందుబాటులో లేకపోవడం ఉన్న యూరియాను అధిక ధరలకు అమ్మడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అంతేకాకుండా రైతులు యూరియా కొనాలంటే బయో ఫర్టిలైజర్ కొంటేనే యూరియా బ స్తా ఇస్తామనడంతో రైతులు చేసేది లేక రెండు కొనాల్సి వస్తుంది. దీంతో ఆర్థికంగా నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జగిత్యాల జిల్లాలో జగిత్యాల, కోరుట్ల, మెట్పల్లి, రాయికల్, ధర్మపురి, ఐదు మున్సిపాలిటీలతోపాటు 20 మండలాలు ఉన్నాయి. కాగా జగిత్యాల జిల్లాలో గత కొన్ని సంవత్సరాలు నుండి వారి పంట ఎక్కువగా సాగు చేస్తున్నారు. బాగా ఈ సంవత్సరం యాసంగి లో రైతులు వరి పంట తక్కువగా సాగు చేశారు. యాసంగిలో వ్యవసాయ బాగుందా లో నీరు తక్కువగా ఉండడం శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నుండి నీరు వదులుతారో వదులు తెలియకపోవడం మీరు వదిలిన చివరి వరకు కాలువల ద్వారా నీరు వస్తాదో రాదో అని వేసిన పంటలు ఎండిపోతే నష్టాలు..

## ఆన్‌లైన్ మోసాలకు
# ఇద్దరు యువకులు బలి

- ఆన్లైన్ గేమ్స్‌కు వ్యసనం.. డబ్బు పోగొట్టుకొని ఆత్మహత్య!
- ఆశ చూపించి లక్షల్లో మోసం
- పేరెంట్ పర్యవేక్షణ అవసరమంటున్న నిపుణులు



శంకరపట్నం, ప్రభాతవార్త :
కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలంలో సంఘటన వేరువేరు సంఘటనలు ఒకే మండలానికి చెందిన ఇద్దరు యువకులు వ్యసనానికి బలి. గద్దపాకకు చెందిన భూస కార్తీక్ 25, ఇప్పలపల్లికి చెందిన ఏడిగ మధు 35 ఆన్‌లైన్ గేమ్స్‌కు బానిసలై ఆత్మహత్య చేసుకున్న ఘటన శంకరాపట్నం మండలంలో చోటు చేసుకుంది. 2లో..

## లక్షల్లో ఆదాయం..
# సౌకర్యాలు శూన్యం



2లో..

- రాజారాంపల్లి వార సంతలో ప్రజలకు తప్పని ఇక్కట్లు
- రోడ్డు మీద వార సంత ఏర్పాటుతో ట్రాఫిక్ కు అంతరాయం
- సంతలో కనీస సౌకర్యాలు కల్పించాలని కోరుతున్న ప్రజలు

ఎండపల్లి ప్రభాతవార్త: జిల్లా లోనే అతి పెద్ద సంతల్లో ఒకటిగా మండలంలోని రాజారాంపల్లి వార సంతకు ప్రత్యేక గుర్తింపు ఉన్నది ప్రతి మంగళ వారం జరిగే వార సంతకు మూడు జిల్లాల పరిధిలోని ప్రజలు,వివిధ మండలాల నుంచి వ్యవసాయ ఉత్పత్తులు, కూరగాయలు,ఫలసాయాన్ని విక్ర ˇయించేందుకు ఈ సంతకే వస్తుంటారు. అలాగే ఆయా మండలాల నుంచి చిరువ్యాపారులు, వినియోగ దారులు ఈ సంతకే వస్తారు.ఆదాయం ఘనంగా ఉన్న కనీస సౌకర్యాలు శూన్యం గా కనిపిస్తున్నాయి,ఇంతటి ప్రాధాన్యం ఉన్న సంతలో కనీస సౌకర్యాలు లేవు.

# యూరియా కొరత..

మొదటి పేజీ తరువాయి..

జిల్లాలో వరి పంటకు బదులుగా మొక్కజొన్న ఎక్కువ సాగు చేశారు. జరుగుతాయి అనుకొని వరి పంట సాగు గత ఈ సంవత్సరం కంటే తక్కువగా చేశారు. ఈ సంవత్సరం జిల్లాలో 2 లక్షల,35 వేల ఎకరాల వరి పంట సాగు చేశారు. గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం వరి పంట రైతులు సాగు తక్కువగా చేశారు. కాదా జిల్లాలో గత సంవత్సరం 14 వేల ఎకరాల మొక్కజొన్న పంట సాగు చేయగా ఈ సంవత్సరం 46వేల ఎకరాల మొక్కజొన్నను రైతులు సాగు చేశారు. ఈ సంవత్సరం రైతులు 32 వేల ఎకరాల మొక్కజొన్న పంట ఎక్కువగా సాగు చేశారు. కాగా రైతులు ఎకరం వరి పంటలు నాలుగు నుండి ఐదు యూరియా బస్తాలు అవసరం కాగా మొక్కజొన్న పంటకు ఎకరానికి 12 బస్తాల యూరియా వాడుతుంటారు. దీంతో గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం 32,000 ఎకరాల మొక్కజొన్న వేయడంతో యూరియా రైతులకు అత్యధికంగా అవసరం కావాల్సి వచ్చింది.

గత సంవత్సరం ఇండెంట్ వాలే ఈ సంవత్సర యూరియా జిల్లాకు సరఫరా కాగా మొక్కజొన్న పంట ఎక్కువ వేయడం చేత ఈ సంవత్సరం యూరియా కొరత ఏర్పడ్డది. మొక్కజొన్న పంట ఎక్కువగా వేయడం చేత రైతులకు మూడు లక్షల 84 వేల యూరియా బస్తాలు జిల్లాకు ఎక్కువగా అవసరం అయింది. జిల్లాలో మొక్కజొన్న పంట 32 వేల ఎకరాలు ఎక్కువగా వేయడంతో యూరియా కొరత ఏర్పడ్డది.

గత 15 రోజుల ఇతను నుండి యూరియా కొరత ఏర్పడుతుంది అన్న విషయం తెలుసుకున్న అధికారులు యూరియా జిల్లాకు అవసరం ఉన్నదని ఉన్న త అధికారుల కు తెలుపడంతో గత మూడు రోజుల్లో 1600 మెట్రిక్ టన్నుల యూరియా జిల్లాకు సరఫరా అయింది. యూరియాను సొసైటీలకు ఆ గ్రూప్ సెంటర్లకు కొన్ని దుకాణాలకు సరఫరా చేశారు.

కాగా మండలాలలో కొన్ని గ్రామాలలో పట్టణంలోని కొన్ని దుకాణాలలో యూరియాను బ్లాక్ చేసి ఎక్కువ రేటుకు అమ్ముతున్నట్లు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒక్క యూరియా బస్తా 330 నుండి 350 వరకు అమ్మడంతో పాటు కొన్ని దుకాణదారులు ఒక యూరియా బస్తా కొంటే బయోఫర్టిలైజర్, జింకు వంట గోళీలు కొనాల్సిందేనని డిమాండ్ చేస్తున్నారు. దీంతో రైతు చేసేది లేక యూరియా బస్తా తో పాటు ఏదో ఒక టీ కొనాల్సి వస్తుందని ఆర్థికంగా నష్టపోతున్నామని రైతులు పేర్కొంటున్నారు.

ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఐదు మున్సిపాలిటీలలోని కొన్ని దుకాణాలు మండల కేంద్రాలలో పాటు గ్రామాల్లోని కొన్ని దుకాణాలలో యూరియాను బ్లాక్ చేయడంతో పాటు ఎక్కువ ధరలకు అమ్ముతున్నారని అలాగే ఒక యూరియా బస్తా కొంటే , బయో ఫర్టిలైజర్ జింకు గంట గోళీలు ఏదైనా ఒక వస్తువు కొనాలని లింకు పెట్టి డిమాండ్ చేస్తున్నారని ఇలాంటి దుకాణదారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రైతుల ను ఆ దుకోవాలని పేర్కొంటున్నారు

**రెండు రోజుల్లో పూర్తి స్థాయిలో యూరియా వస్తుంది..**

**యూరియా అధిక ధరలకు అమ్మవద్దు**

**కృత్రిమ కొరత సృష్టిస్తే చర్యలు**

**రాంచందర్**

**జిల్లా వ్యవసాయ అధికారి జగిత్యాల జిల్లా..**



జగిత్యాల జిల్లాలో ఈ సంవత్సరం వారి పంట కన్నా 32 వేల ఎకరాలు మొక్కజొన్న పంట అధికంగా వేయడంతో కొంత యూరియా కొరత ఏర్పడ్డదని అంతేకాకుండా రైతులు యూరియా ఎక్కువగా పంటలకు వాడడం తో గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం ఎక్కువ యూరియా జిల్లాకు అవసరం పడ్డదని అన్నారు. దీంతో యూరియా కొరత ఏర్పడుతుందన్న విషయం తెలుసుకొని వెంటనే ఉన్నతాధికారులకు తెలపడంతో గత మూడు రోజుల నుండి 1600 మెట్రిక్ టన్నుల యూరియాను తెప్పించి సొసైటీలకు, ఆ గ్రోస్ కు దుకాణదారులకు పంపిణీ చేయడం జరిగిందన్నారు మరో రెండు రోజులలో పూర్తిస్థాయిలో యూరియా వస్తుందని రైతులు ఎలాంటి అపోహలు పెట్టుకోవద్దని పేర్కొన్నారు. దుకాణదారులు యూరియా ఎక్కువ రేటుకు అమ్మ వద్దని అంతేకాకుండా యూరియా బస్తా కొంటే బయోఫెర్టిలైజర్ జింకు గంట గోలీలు ఇస్తామని డిమాండ్ చేయవద్దని రైతులకు అడిగినది మాత్రమే ఇవ్వాలని పేర్కొన్నారు. ఎవరైనా దుకాణదారులు ప్రభుత్వ నిబంధనలు వ్యతిరేకంగా వ్యవహరిస్తే చట్టపకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు

**తీవ్ర యూరియా కొరతను ఎదుర్కొంటున్న అన్నదాత....**

**విక్రమ్ రెడ్డి వేముల**

**రైతు రాష్ట్ర నాయకులు : ధర్మపురి**



రైతులు రేయింబవళ్లు అప్పో సప్పో జేసి పెట్టుబడి పెట్టి ఇంటిల్లిపాది శ్రమించి పంట పండించే అన్నదాతకు అడుగు అడుగునా కష్ట నష్టాలు షేర మామూలు కాగా ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యం మరింత ఇబ్బంది దయకంగా మారి జగిత్యాల జిల్లాలో పలు ప్రాంతాల్లో యూరియా కొరత గత నెల రోజులు గా ఉండటంతో అన్నదాత తీవ్ర అవస్థలు పెడుతూండటం చాలాబాధకారం అని రైతు రాష్ట్ర నాయకులు,ఎమ్మెల్యే పరాజితులు జర్నలిస్ట్ విక్రమ్ రెడ్డి వేముల అన్నారు.

మంగళవారం ప్రభాత వార్తతో మాట్లాడుతూ యంత్రాంగం అసమర్థ వైఖరితో యూరియా తీవ్ర కొరత ఏర్పడగా పంటల విస్తీర్ణానికి తగ్గట్టుగా ఏర్పాట్లు లేకపోగా పైగా అన్నదాతల పై నిందలు అవసరానికి మించి పంటకు వాడుతున్నరు అని అపవాదు మోపుతున్నారు,పంటకు సకాలంలో ఎరువు అందించకోలేక లోడ్ రాగానే తోపులాటలతో క్యూలైన్ లు కట్టి నానా అవస్థల నడుమ వంతు వస్తే పంటకు అవసరం మేరకు కాకుండా కుదించి ఇస్తుండటం తో అన్ని పంటలకు యూరియా ఎక్కువ మోతాదులో అవసరంనేగాక ప్రధాన భూమిక కూడా కాబట్టి ఇప్పటికయినా అధికారులు యు ద్ధప్రతిపదికన ఏర్పాట్లు చేయాలి కలెక్టర్ మరియు ప్రభుత్వ విప్ ప్రత్యేక సమీక్ష చేయాలి రైతులకు ఇబ్బంది లేకుండా చూడాలని కోరుతున్నాను

## నేరాల నియంత్రణకు పటిష్ఠ చర్యలు చేపట్టాలి

### ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలి

### జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే

**ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో**

నేరాల నియంత్రణ కోసం పోలీసు అధికారులు సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నేర సమీక్ష సమావేశం నిర్వహించి, పోలీస్ స్టేషన్ల వారిగా నమోదైన గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసులలో విచారణ, స్థితిగతులు, పెండింగ్ కేసుల పురోగతిపై ఎస్పి సమీక్ష జరిపి, కేసుల దర్యాప్తులో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, నేర స్థల పరిశీలన, సాక్ష్యాధారాల సేకరణ, కేసు నమోదు, నిందితుల అరెస్టు, దర్యాప్తు, ఛార్జిషీటు దాఖలు సంబంధించి పోలీసు అధికారులకు పలు సూచనలు చేశారు.అనంతరం ఎస్పీ మాట్లాడుతూ.. ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘిస్తూ అక్రమంగా ఇసుక రవాణా చేపట్టే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా అధికారులంతా విజిబుల్ పోలీసింగ్ కి ప్రాముఖ్యత ఇవ్వాలన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో గ్రామ సందర్శనలు , పట్టణంలో వార్డుల సందర్శనలు పెంచాలన్నారు. స్థానికంగా వుండే ప్రజలతో సత్సంబంధాలు కలిగి ఉండాలని, ఏదైనా శాంతి భద్రతల సమస్య తలెత్తితే వెంటనే సమాచారం అందేలా చూసుకోవాలన్నారు. జిల్లాలో గంజాయి ఇతర మత్తు పదార్థాలపై పటిష్ఠ నిఘా ఏర్పాటు చేయాలని, మహిళల పట్ల నేరాలపై వేగంగా స్పందించి, న్యాయం చేయాలన్నారు. వివిధ దొంగతనాల కేసుల్లో నిందితులను పట్టుకునేందుకు ప్రత్యేక టీంలు ఏర్పాటు చేసినట్లు ఎస్పి తెలిపారు. అలాగే రోడ్డు ప్రమాదాలపై సమీక్ష చేసిన ఎస్పి పలు ప్రమాదాలు జరిగిన చోటును హాట్ స్పాట్ గా గుర్తించి, వాటికి గల కారణాలను తెలుసుకుని, అవసరమైతే ఇతర శాఖల సమన్వయం తో సమస్య పరిష్కార దిశగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అదనపు ఎస్పి వేముల శ్రీనివాస్, భూపాలపల్లి డిఎస్పి సంపత్ రావు వర్టికల్ డిఎస్పి నారాయణ నాయక్, జిల్లా పరిధిలోని సిఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.



## ఆన్‌లైన్ మోసాలకు ఇద్దరు యువకులు బలి

మొదటి పేజీ తరువాయి..

యువకుల జీవితాలను ఆన్‌లైన్ గేమ్స్ ఆగం చేస్తున్నాయి. కష్టపడకుండా సులభంగా డబ్బులు సంపాదించాలనే ఆశతో యువత ఆన్లైన్ గేమ్‌లకు, బెట్టింగ్ యాప్‌ల యాప్ ఉచ్చులో పడుతున్నారు. మొదట టైం పాస్ కోసం అని అలవాటు చేసుకున్న ఈ గేమ్ తరువాత నెమ్మదిగా వారిని బానిసలుగా మార్చేస్తున్నది. తొలుత తక్కువ డబ్బులు చెల్లించి ఆడే ఈ ఆట ద్వారా వందల్లో లాభాలు ఇచ్చి అలవాటు చేసి ఆ తర్వాత వేలు, లక్షల్లో దండుకుంటున్నట్టు సమాచారం. టైం పాస్ కోసం మంటూ మొదలుపెట్టి బెట్టింగ్ యాప్ ఆన్లైన్ గేమ్ ఉచ్చులో పడి బయటకు రాలేకపోతున్నారు వీరిలో ఎక్కువగా యువత ఉండడం ఆందోళనలకు కలిగించే విషయం ఉద్యోగాలు చేస్తున్న వారి దగ్గర నుండి స్టూడెంట్ వరకు ఇప్పటికే ఈ ఉచ్చులో చిక్కుకొని చాలామంది బయటకు రాలేకపోతున్నారు ముఖ్యంగా హై స్కూల్ పిల్లల నుండి కాలేజ్ యువత వరకు అప్పులు చేసి మరి ఆన్లైన్ గేమ్ లో పెట్టుబడిగా పెట్టి మోసపోతున్నారు మోసపోయిన తర్వాత బయటకు చెప్పుకోలేక పరువు పోతుందని భయంతో కొందరు ఆత్మహత్యకు పాల్పడుతుంటే అప్పులకు బయటపడి అజ్ఞాతంలోకి వెళుతున్నారు.

## విద్యార్థులతోనే ఎస్ఆర్‌కు గుర్తింపు


### ప్రణాళికా బద్ధంగా అకాడమీ సిలబస్

### విద్యతో పాటు అన్ని రంగాల్లో శిక్షణ

### దేశం నలు మూలల నుండి విద్యార్థులు ఎస్ ఆర్ కు

### 100 కు 100 శాతం ప్లేస్మెంట్స్

**హన్మకొండ బ్యూరో. ఫిబ్రవరి 18 (ప్రభాత వార్త)**




విద్యార్థుల వల్లనే ఎస్ ఆర్ కు మంచి గుర్తింపు వచ్చింది. ఎస్ ఆర్ లో ఒక ప్రణాళిక ప్రకారం అకాడమీ సిలబస్,దాని ప్రకారమే శిక్షణ ఇస్తున్నట్లు ,ఒక్క చదువే కాకుండా నేటి ఆధునిక యుగంలో అన్ని రంగాల్లో శిక్షణ ఇచ్చి 100కు 100 శాతం ప్లేస్మెంట్ ఇవ్వడం జరిగింది అని దీంతో దేశం నాలు మూలల నుండి ఎందరో విద్యార్థులు ఎస్ ఆర్ లో విద్యను అభ్యసిస్తున్నారు అని ఎస్ ఆర్ విద్యా సంస్థల ఛైర్మెన్ వరదారెడ్డి అన్నారు.మంగళ వారం హన్మకొండలోని కాకాజీ కాలని లో జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సుమతి రెడ్డి మహిళ కళాశాల కు (యు జి సి ) యూనివర్సిటీ గ్రాంట్ కమిషన్ ,(జె ఎన్ టి యు ) జవహర్ లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ నుండి స్వయం ప్రతి పత్తి హోదా వచ్చింది అన్నారు. దేశంలో ముఖ్య నగరాలలో గల కళాశాలలకు దీటుగా సుమతి రెడ్డి మహిళ కళాశాల విద్యార్థినులకు కావలిసిన మెలకువలు నేర్పించి వివిధ రంగాల్లో రాణించడానికి దోహదం చేస్తున్నాము అని అన్నారు.స్వయం ప్రతి పత్తి హోదా వలన అకడమిక్ మెరుగు దల ,సాంకేతిక అభివృద్ధి ,కళాశాల అభివృద్ధికి ఉపయోగపడుతుందన్నారు. ఈ స్వయంప్రతిపత్తి సంస్థ తన విద్యార్థులకు సుసంపన్నమైన విద్యా అనుభవాన్ని అందించడానికి మరింత శక్తినిస్తుంది, ప్రపంచ శ్రామిక శక్తి యొక్క డైనమిక్ సవాళ్లకు వారిని సిద్ధం చేస్తుంది. నిలకడగా అత్యుత్తమ ప్లేస్‌మెంట్ రికార్డును కొనసాగిస్తోందని, విద్యార్థులందరూ ప్రతిష్ఠాత్మక బహుళజాతి కంపెనీలలో స్థానాలను పొందుతున్నారని ఆయన తెలిపారు. ఇది అమలు చేసే విద్య యొక్క నాణ్యత మరియు పరిశ్రమకేంద్రీకృత విధానాన్ని ప్రతిబింబిస్తుంది, ప్రతి విద్యార్థి వారి కెరీర్‌లో రాణించడానికి అవసరమైన నైపుణ్యాలు మరియు జ్ఞానాన్ని కలిగి ఉంటారని ఆయన అన్నారు.కళాశాల అద్భుతమైన విద్యా ఫలితాలను మరియు దాని విద్యార్థులలో సర్వతోముఖాభివృద్ధిని పెంపొందించడంలో ఖ్యాతిని కూడా కలిగి ఉంది అన్నారు. సురక్షితమైన క్యాంపస్ మరియు సురక్షితమైన వాతావరణాన్ని అందిస్తుంది, ఇది ప్రతి విద్యార్థి యొక్క విద్యా మరియు వ్యక్తిగత వృద్ధికి మద్దతుగా రూపొందించబడింది అని అన్నారు . సుమతి రెడ్డి కళాశాల ప్రిన్సిపల్ రజనీ రెడ్డి మాట్లాడుతూ, విద్యాపరమైన నైపుణ్యం మరియు విద్యార్థి సంక్షేమానికి అనుకూలమైన వాతావరణాన్ని సృష్టించడంలో సంస్థ అద్భుతమైన పురోగతిని సాధించిందని అని అన్నారు. ఉత్తేజకరమైన కొత్త అధ్యాయాన్ని ప్రారంభించిందని, విద్య ద్వారా మహిళలను సాధికార పరచడం, వారు విద్యాపరంగా మరియు వృత్తిపరంగా రాణించగల భవిష్యత్తును సృష్టించే లక్ష్యంలో సంస్థ స్థిరంగా ఉంది అని అన్నారు. ఈ సందర్భంగా వివిధ విభాగాల అధిపతులు, అడ్మినిస్ట్రేటివ్ అధికారి, అధ్యాపకులు, సిబ్బంది అందరూ విద్యార్థులకు, తల్లిదండ్రులకు ఆమె హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ అద్భుతమైన విజయానికి దారితీసిన ప్రతి ఒక్కరి కృషినీ,అంకితభావాన్ని ఆమె కొనియాడారు.

# గౌతమ హై స్కూల్ విద్యార్థులకు ఎడ్ల అంగడి

## రామాలయం ప్రాంగణంలో జరిగిన వార్షిక స్పోర్ట్ మీట్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:





జగిత్యాల పట్టణం లో మంగళవారం రోజున గోవిందుపల్లి గౌతమ హై స్కూల్ విద్యార్థులకు ఎడ్ల అంగడి రామాలయం ప్రాంగణంలో జరిగిన వార్షిక స్పోర్ట్ మీట్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన మండల విద్యాధికారి వాసం భీమయ్య పావురాన్ని ఎగురవేసి స్కూల్ చైర్మన్ కంది కైలాసం స్పోర్ట్స్ జెండా ను ఎగుర వేయగా రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులచే క్రీడా జ్యోతి నీ వెలిగించి లాంఛనంగా క్రీడలను ప్రారంభించారు ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ క్రీడల వలన విద్యార్థులు మానసికంగా శారీరకంగా దృఢంగా ఉంటారని మెదడు చురుకుగా పని చేసి చదువుల్లో రాణిస్తారని ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబరిచిన స్కూల్ విద్యార్థులను అభినందించారు ఈ సందర్భంగా గౌతమ హై స్కూల్ కరస్పాండెంట్ కంది కైలాసం మాట్లాడుతూ స్కూల్ లో విద్యార్థులకు ప్రతి ఏడాది ఇలాగే వార్షిక స్పోర్ట్ మీట్ నిర్వహించి విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను వెలికి తీస్తూ దీనిద్వారా విద్యార్థులు క్రీడల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచేలా ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు ఈ స్పోర్ట్స్ మీట్ లో విద్యార్థులు చేసిన పిరమిడ్స్ వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను అలరించాయి విద్యార్థుల కుటుంబ సభ్యులు కూడా ఈ స్పోర్ట్స్ మీట్ ను చూస్తూ ఆనందం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి వాసం భీమయ్య ఆలయ కమిటీ మెంబర్లు అశోక్ రావు, వెంకట్ రావు విఠలయ్య చిరంజీవి నర్సింగరావు మురళీ మనోహర్ చారీ డిసిఈబి బిజెపి పట్టణ అధ్యక్షులు కొక్కు గంగాధర్ తపస్ ఉపాధ్యాయ సంఘం నాయకులు వోడ్నాల రాజశేఖర్ స్కూల్ చైర్మన్ కంది కైలాసం పాఠశాల కరస్పాండెంట్ కంది అన్నపూర్ణ కైలాసం స్కూల్ సిబ్బంది కవిత ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## ఘనంగా బంజారాల ఆరాధ్య దైవం
# సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతోత్సవ వేడుక

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:





జగిత్యాల పట్టణంలో మంగళవారం రోజున ఉదయం బంజారా భవన్ జగిత్యాల నందు బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతోత్సవ సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలాంకరణ చేసి జయంతోత్సవ వేడుక ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న గౌరవ అదనపు కలెక్టర్ బి.ఎస్. లత మాట్లాడుతూ బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ జీవితం సర్వమానవాలిక్ ఆదర్శమైనదని వీరి జయంతిని పురస్కరించుకొని ఫిబ్రవరి 15 న తెలంగాణ ప్రభుత్వం బంజారాల కమ్యూనిటి ఉద్యోగులకు సెలవు ప్రకటించింది అని సమస్త జీవకోటికి మాతృరూపం అమ్మ భవాని అని తెలిపారు అమ్మను పూజించాలని కాని ఫలితం ఆశించవద్దని బంజారాలకు సేవాలాల్ మహారాజ్ బోధించినారని సంత్ సేవాలాల్ మహారాజ్ హింస పాపమని మత్తు ధూమపానం శాపం అని హితవు పలికారని ఇతను బంజారా జాతికే కాదు యావత్తు ఇతర కులాలకు ఆదర్శ పురుషుడయ్యారని కొనియాడినారు ప్రజల మేలు కోసం అనేక ఉద్యమాలు చేశారని తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి శ్రీ కె. రాజ్ కుమార్ జిల్లా విద్యాధికారి శ్రీ బి.రాము , శ్రీ సాలియా నాయక సూపరింటెండింగ్ ఇంజనీర్, టిఎస్ఎన్ పిడిసిఎల్ డివిజనల్ ఇంజనీర్ శ్రీ జవహార్ నాయక్ జగిత్యాల తహశీల్దార్ శ్రీ రాం మోహన్ జగిత్యాల మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీమతి వాసవి వివిధ శాఖల ఉన్నతాధికారులు గిరిజన సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, మహిళలు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## అహం బ్రహ్మోస్మి లఘు చిత్రం విడుదల

గోదావరిఖని, ప్రభాతవార్త:

అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ సభ్యుడు జనగామ తిరుపతి నిర్మాతగా వ్యవహరించిన నిర్మించిన అహం బ్రహ్మోస్మి లఘుచిత్రాన్ని సోమవారం రాత్రి గోదావరిఖనిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ చేతుల మీదుగా విడుదల చేశారు. అయ్యప్ప స్వామి వారి మహిమలు తెలియజేస్తూ ఈ లఘుచిత్రాన్ని నిర్మించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అహం బ్రహ్మోస్మి లాంటి ఆధ్యాత్మిక లఘు చిత్రాలు మరిన్ని రావాలని, నిర్మాత జనగామ తిరుపతి, దర్శకుడు దూబాసి రాకేష్, నటి నటులను, సాంకేతిక నిపుణులను ఈ సందర్భంగా అభినందించారు. అదేవిధంగా చిత్రం విజయవంతం కావాలని దేవాలయాలలో వేద పండితులు బహ్మశ్రీ రాంపెల్లి వామన శర్మ, వానమామ్కలె రామాచార్యులు, పాపిట్ల రాజనరేంద్ర శర్మచే ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పూజారులు వానమామ్కలె రామాచారి, అట్లూరి శ్రావణ్, కాంగ్రెస్ నాయకులు అసిఫ్ పాషా, ఈదునూరి మల్లేష్, ఫకృద్దీన్, జనగామ క్రాంతి, అస్రఫ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.



## హైనా దాడిలో గేదెతో బాటు దూడ మృతి

### లక్ష వరకు నష్టం జరిగిందని రైతు ఆవేదన

చిగురుమామిడి, ప్రభాత వార్త:



చిగురుమామిడి మండలోని లంబాడిపల్లి గ్రామానికి చెందిన వ్యవసాయ రైతు ఆది శ్రీకాంత్ పెంచుకుంటున్న గేదెతో బాటు దూడ కూడా సోమవారం రోజున రాత్రి సమయంలో హైనా చేసిన దాడిలో మృతి చెందినట్లు మంగళవారం రోజున ప్రభాత వార్తకు తెలిపి గోల్లుమన్నాడు. రైతు మాట్లాడుతూ తమ వ్యవసాయ పశువుల పాక వద్ద ఎప్పటిలాగే ఉంచిన గేదె, దూడ రెండింటిని హైనా దాడి చేసి చంపివేసిన ఆనవాళ్లు స్పష్టంగా కనిపిస్తున్నాయని రైతు ఆరోపిస్తున్నాడు. హైనా దాడిలో మృతి చెందిన గేదె, దూడ కలిపి సుమారు గా లక్ష రూపాయల వరకు నష్టం జరిగినట్లు రైతు ఆది శ్రీకాంత్ తెలిపారు. నష్ట పరిహారాన్ని అందించి రైతును ఆదుకోవాలని సమీప రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# నేరాలు-దారుణాలు

## దేవాలయాల్లో చోరీలకు పాల్పడుతున్న వ్యక్తి అరెస్ట్

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :



దేవాలయాల్లో చోరీలకు పాల్పడుతున్న తూర్పాటి కనకయ్య ను అరెస్ట్ చేసినట్టు ఇబ్రహీంపట్నం ఎస్సై అనిల్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. ఒక సంవత్సరం డిసెంబర్ నెలలో పోలీస్ స్టేషన్ పరిధిలోని మేడిపల్లి గ్రామంలో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో దొంగతనానికి పాల్పడినాడు. ఇబ్రహీంపట్నం క్రాస్ రోడ్ వద్ద మంగళవారం వాహనాలు తనిఖీ చేస్తుండగా అనుమానాస్పదంగా కనిపించిన వ్యక్తిని విచారించగా, తూర్పాటి కనకయ్య, రేకుర్తి గ్రామం, కరీంనగర్ చెందినవాడు. మేడిపల్లి గ్రామ శివారులోనే గల గుడిలో రెండు నెలల క్రితం దొంగతనం చేసినట్టు ఒప్పుకున్నాడు. ఇతడు గతంలో వివిధ పోలీస్ స్టేషన్లో పరిధిలో గుడిలలో దొంగతనానికి పాల్పడి జైలుకు వెళ్లి వచ్చి ఉన్నాడు. అయితే అతడిని ఇబ్రహీంపట్నం క్రాస్ రోడ్ వద్ద అరెస్టు చేసి విచారణ అనంతరం అతడిని కోర్టులో హాజరు పరుచనున్నట్లు ఎస్సై అనిల్ తెలిపినారు.

## అవగాహనతోనే సైబర్ నేరాల బారీన పడకుండా ఉండవచ్చు

చందుర్తి సర్కిల్ సిఐ జి.వెంకటేశ్వర్లు

కొనరావుపేటలో పోలీసు మీ కోసం కార్యక్రమం

కొనరావుపేట, ప్రభాతవార్త:





పెరుగుతున్న ఆధునిక సాంతికేతకు అనుగుణంగా సైబర్ మోసాలు రోజుకో కొత్త తరహాలో జరుగుతున్నాయని, ఎప్పటికప్పుడు సైబర్ నేరాలపై అవగాహన పెంచుకుంటేనే వాటిని బారీన పడకుండా ఉండవచ్చని చందుర్తి సర్కిల్ సిఐ జి.వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం మండలంలోని మరిమడ్ల గ్రామంలో పోలీస్ మీకోసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ అపరిచితుల ద్వారా వచ్చే ఎస్ఎంఎస్, ఈమెయిల్స్, వాట్సప్ ద్వారా వచ్చే లింకులను క్లిక్ చేయవద్దని, అలా చేస్తే మీ మొబైల్ లోని డాటా మొత్తం సైబర్ నేరగాళ్ల చేతుల్లోకి పోతుందని సూచించారు. ఎవరైనా సైబర్ నేరాలకు గురైతే వెంటనే 1930కి కాల్ చేయాలని అన్నారు. యువతగంజాయి వంటి మత్తు పదార్థాలకు బానిసై భవిష్యత్ నాశనం చేసుకోవద్దని సూచించారు. మాదక ద్రవ్యాల వినియోగంతో జరిగే నష్టాలు, డ్రంక్ అండ్ డ్రైవ్, సిసి కెమరాల ఏర్పాటు, రోడ్ల నిబంధనలపై ప్రజలకు అవగాహన కల్పించారు. అలాగే తల్లిదండ్రులు మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని, ఒకవేళ ఇస్తే ఇచ్చిన వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ప్రతి వాహన దారుడు ట్రాఫిక్ నియమ, నిబంధనలను తప్పక పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ ప్రశాంత్ రెడ్డి, పోలీస్ సిబ్బంది తదితరులున్నారు.

# సివి రామన్ యంగ్ జీనియస్ అవార్డ్ అందుకున్న కెపిఎస్ విద్యార్థులు

కోరుట్ల, ప్రభాతవార్త:

ఫిబ్రవరి16 ఆదివారం రోజు హైదరాబాదులోని లలిత కళా తోరణం నాంపల్లి పబ్లిక్ గార్డెన్స్ యందు జరిగిన 32వ సర్ సివి రామన్ యంగ్ జీనియస్ అవార్డ్స్ ప్రధానోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ అవార్డుల ప్రధా నంలో కోరుట్ల పబ్లిక్ స్కూల్ స్కూల్ స్కూలుకు చెందిన ఆరుగురు విద్యార్థులు మేకల ప్రజ్వల ,నులిగొండ శ్రీ సాయి గణేష్, ఎలిగేటి వేదశ్రీ ,దేశవేని ప్రణతి, ఖ్యాతం ధన్వి శ్రీలు డిస్టిక్, స్టేట్ లెవెల్లో ఫస్ట్, సెకండ్ ర్యాంకులు సాధించి



అవార్డ్ ,మెమొంటో , సర్టిఫికెట్, క్యాష్ ప్రైస్, స్కూల్ బ్యాగ్లను సినీ యాక్టర్ రావు రమేష్, తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, సుచరి ఇండియా ఫౌండేషన్ ఫౌండర్ కిరణ్ చేతుల మీదుగా అందుకున్నారు. కోరుట్ల పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ గుజ్జేటి వెంకటేష్ మాట్లాడుతూ ర్యాంకులు సాధించిన విద్యార్థులను, తల్లిదండ్రులను స్కూల్ యాజమాన్యం అభినందించడం జరిగిందన్నారు. విద్యార్థులు వివిధ టాలెంట్ ఎగ్జామ్స్ లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఉత్తమ ర్యాంకులు సాధించడంఅభినందనీయమన్నారు.




## పలు ఆలయాల్లో ఎమ్మెల్యే సంజయ్ పూజలు

కోరుట్ల, ప్రభాతవార్త:



పట్టణ శివారులోని భీమునిదుబ్బ ప్రాంతంలో గల శ్రీ మల్లికార్జున ఆలయంలో నిర్వహిస్తున్న బోనాల మహోత్సవాల్లో భాగంగా కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ కుమార్ మంగళవారం పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. కోరుట్ల మండలంలోని మాదాపూర్ గ్రామంలో జరుగుతున్న శ్రీ రేణుక ఎల్లమ్మ జాతర కార్యక్రమంలో పాల్గొని అన్నదాన కార్యక్రమన్ని ప్రారంభించారు. అనంతరం ఆలయ పక్షాన ఎమ్మెల్యే సంజయ్ ని ఘనంగా సన్మానించారు ఆయన వెంట టిఆర్ఎస్ మండలాధ్యక్షుడు దాడిశెట్టి రాజేష్, రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షుడు చీటి వెంకట్రావ్ లతో పాటు యాదవ సంఘం నాయకులు, బి ఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులకు సేవ చేసే వారినే ఎమ్మెల్సీగా గెలిపించాలి

**-రఘోత్తమరెడ్డి**

మేడిపల్లి, ప్రభాతవార్త:

ఉపాధ్యాయుల సమస్యల పట్ల అవగాహన కలిగి వారికీ సేవచేసే వ్యక్తినే ఎమ్మెల్సీగా గెలిపించాలని రాఘోత్త మ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని పిఎన్ఆర్ గార్డెన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కోట్లు పెట్టి టికెట్ కొన్న వంగ మహేందరరెడ్డి ప్రైవేట్ స్కూల్స్ కాలెజ్ లు, రియల్ ఎస్టేట్ చేసే అతనికి ఉపాధ్యాయ



సమస్యలు తెలియమన్నారు. డబ్బు సంపాదనే ధ్యేయం గా పోటీ చేస్తున్న ఆయనకు ఓటుతో గుణపాఠం చెప్పాలన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలు రాజకీయ ఎన్నికలుగా మారాయని, కార్పొరేట్ శక్తులు పదవిమీద ఆశతోనే పోటీకి దిగుతున్నాయని ఆరోపించారు. వారి కి ఓటు అనే ఆయుధం తో సమాధానం ఇవ్వాలన్నారు. ఈ సమావేశంలో ఎస్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సదానందం గౌడ్ ఉపాధ్యక్షులు శనిగరపు రవి, జిల్లా అధ్యక్షులు మచ్చ శంకర్ ప్రధాన కార్యదర్శి హరిశంకర్, పి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు నర్సింగరావు, ప్రధాన కార్యదర్శి శ్రీధర్ లు పాల్గొన్నారు.

## పార్థివదేహానికి నివాళులర్పించిన కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:



కోరుట్ల మండలంలోని యూసుఫ్ నగర్ గ్రామానికి చెందిన మహమ్మద్ సుమేర్ (21) బీటెక్ రెండవ సంవత్సరం చదువుతున్న యువకుడు ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో మరణించారు. కాగా కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ కుమార్ సుమేర్ పార్టివ దేహానికి నివాళులర్పించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఆయన వెంట నాయకుడు దారిశెట్టి రాజేష్ బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు

## ఇసుక అక్రమ రవాణా నిరోధానికి చెక్ పోస్ట్

మెట్‌పల్లి, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్రంలో అక్రమ ఇసుక రవాణాను అరికట్టేందుకు ప్రభుత్వం నిర్దేశించిన కఠిన చర్యల్లో భాగంగా జగిత్యాల జిల్లా సరిహద్దు.. మండలంలోని గండి హనుమాన్ వద్ద పోలీసు , రెవెన్యూ శాఖల ఆధ్వర్యంలో చెక్‌పోస్టును మంగళవారం ఏర్పాటు చేశారు. ఈ చెక్‌పోస్టు ద్వారా ఇసుక అక్రమ రవాణాను నిరోధించేందుకు 24 గంటల పాటు కఠినంగా పర్యవేక్షణ జరుగుతోందని, అక్రమ రవాణా చేసిన వారిపై ఇబ్రహీంపట్నం ఎస్ ఐ అనిల్ యాదవ్ ఆధ్వర్యంలో చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని మెట్పల్లి సిఐ నిరంజన్ రెడ్డి తెలిపారు.

## బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థుల విజయానికి సహకరించండి

**బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు భోగ శ్రావణి**

మెట్‌పల్లి,ప్రభాతవార్త:



భారతీయ జనతా పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థుల విజయానికి పట్టభద్రులు,ఉపాధ్యాయులు సహకరించాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు బోగ శ్రావణి అన్నారు. మండలంలోని ఆత్మకూరు,ఆత్మనగర్, జగ్గాసాగర్ గ్రామాలతో పాటు, పట్టణంలో మంగళవారం ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు.మండలం లో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు కొమ్ములు రాజ్ పాల్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రాడ్యుయేట్ ఓటర్లను కలిసి బిజెపి అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించవలసిందిగా కోరారు. ఈ సందర్భంగా శ్రావణి మాట్లాడుతూ.. వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామన్న హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ గత 14 నెలల పాలనలో ఇచ్చిన హామీలు అమలు చేయక ప్రజలను మోసం చేసిందని,ఉద్యోగ నియామకాలు చేపట్టక నిరుద్యోగుల ఉసురు పోసుకున్న గత బిఆర్ఎస్ పాలన బాటలోనే రేవంత్ సర్కార్ నడుస్తుందని, ఏడాదికి రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామన్న హామీ నీటి మీద రాతగానే మారిందని, యువతకు నెలకు 400 నిరుద్యోగ భృతి ఇస్తామన్న హామీ బూటకపు హామీ అయిందని ఎద్దేవా చేశారు.అలాగే మహిళలకు 2500 ఆర్థిక సాయం పత్తా లేకుండా పోయిందని కాలేజీకి వెళ్లే అమ్మాయిలకు స్కూటీ ఇస్తామన్న వాగ్దానం గాల్లో కలిసిపోయిందని పట్టభద్రులకు పంగనామాలు పెట్టారని ఎద్దేవా చేశారు . భారతీయ జనతా పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే శాసనమండలిలో పట్టబద్రుల, ఉపాధ్యాయుల గొంతుకై ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి అసెంబ్లీ కన్వీనర్ సుఖేందర్ గౌడ్, బిజెపి మండల,పట్టణ అధ్యక్షులు కొమ్ముల రాజుపాల్ రెడ్డి,బొడ్ల రమేష్, పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గ కన్వీనర్ ధోనికెళ నవీన్,నరేందర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, వడ్డేపల్లి శ్రీనివాస్, పన్నాల రాఘవరెడ్డి, కాటిపల్లి సురేష్ రెడ్డి,చుక్క సాగర్, మేడిచల్మల రవి,కుంట సాయి రెడ్డి, మేడిచల్మల గణేస్ ,దినేష్, ప్రశాంత్, రాజశేఖర్, నటరాజ్, తదితరులు పాల్గొన్నారు.

## కోరుట్ల డిపోలో "పవర్"శిక్షణ తరగతులు

కోరుట్ల టౌన్, ప్రభాత వార్త:

ప్రస్తుత పోటీ ప్రపంచంలో రాణించుటకు నైపుణ్య శిక్షణలో భాగంగా



ప్రస్తుత పరిణామాలను వృత్తిపరమైన సవాళ్లను ఎదుర్కొనుటకు టిజిఎస్ఆర్టిసి ఎండి సజ్జనార్ ఆదేశానుసారం మంగళవారం "పవర్ "శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కోరుట్ల డిపో గ్యారేజీలో డిపో మేనేజర్ మనోహర్ ఆధ్వర్యంలో కండక్టర్లు, డ్రైవర్లు, హైర్ బస్ డ్రైవర్ లు మరియు సూపర్వైజర్ లకు డిపో మేనేజర్ అన్ని రకాల అంశాల పైన ఉద్యోగులకు శిక్షణతో పాటు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో డ్రైవర్లు మరియు ఉద్యోగులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా సంతోషిమాత ఆలయ వార్షికోత్సవ వేడుకలు

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:



రామగుండం కార్పొరేషన్ 18వ డివిజన్ అల్లూరు గ్రామ పరిధిలోని శ్రీ సంతోషి మాత ఆలయ 3వ వార్షికోత్సవ వేడుకలు మంగళవారం అంగరంగ వైభ వంగా నిర్వహించారు. ఆలయ నిర్మాణ కర్త గండి వసంత లక్ష్మి సదానందం ఆధ్వర్యంలో ఈ వార్షికోత్సవ వేడుకలు జరిగాయి. ఆలయంలో ఉదయం నుంచి ప్రత్యేక పూజలు చేయగా, భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు. గాజుల చేపట్టిన అలంకరణ ప్రత్యేక ఆకరణగా నిలిచింది. ఆలయ ప్రధాన అర్చకులు పవన్ చతుర్వేది, రఘు శర్మ, పులి పవనశర్మ, యోగేష్ పాండే, ముఖేష్ శర్మలు ఉదయం గణపతి పూజ, పుణ్యావచనం, రక్షాబంధనం, పంచ గవ్య ప్రాసనం, నవగ్రహాల పూజ, చతు షష్టి నియోగిని మండపం పూజ, వాస్తు పూజ, క్షేత్రపాలక పూజ, సర్వతో భద్ర మండల పూజ, సంతోషిమాత, కలుష స్థాపనం, అష్టోత్తర కలశ స్థాపనం, కలుష జలాభిషేకం, ఆవాహిత దేవత హోమాలు నిర్వహించారు. అనంతరం అన్న ప్రసాద వితరణ నిర్వహించారు.

# సాంప్రదాయాల పరిరక్షణకు కృషి చేసిన గొప్ప వ్యక్తి సంత్ సేవాలాల్ మహారాజ్

## ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



సాంప్రదాయాల పరిరక్షణకు కృషి చేసిన గొప్ప వ్యక్తి శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ అని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారు జగిత్యాల జిల్లా కేంద్రంలో బంజారా భవన్ వద్ద మంగళవారం శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 286 జయంతి (భోగ్ భండార్) ఉత్సవాల్లో జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ పాల్గొన్నారుఎమ్మెల్యే మాట్లాడుతూ దురాచారాలను ఆశాశ్రీయమైన అపోహలను నమ్ముతూ జీవిస్తున్న బంజారా జాతులను తన ఆలోచనలు ప్రసంగాలతో చైతన్యపరిచిన సేవాలాల్ మహారాజ్ గారుసేవాలాల్ మహారాజ్ ఒక సంఘసంస్కర్త బంజారాల ఆరాధ్య దైవం ప్రకృతి ప్రేమికుడు ఆధ్యాత్మిక గురువు బంజారాల సంస్కృతి సాంప్రదాయాలను పరిరక్షణకు కృషి చేసిన గొప్ప వ్యక్తి తెలంగాణ రాష్ట్రం లో బంజారాల అభివృద్ధి కి,ఆత్మ గౌరవానికి ముఖ్యమంత్రి సహకారం తో కృషి చేస్తా జగిత్యాల జిల్లా కేంద్రంలో బంజారాలకు పోస్ట్ మెట్రిక్ హాస్టల్ ఏర్పాటుకు 1 కోటి 10 లక్షల నిధులు కేటాయించగా, స్థలం మంజూరు చేయగా స్థల సమస్య ఉందని,వచ్చే మార్చి లో మరొక స్థలం కేటాయించడం గురించి జిల్లా కలెక్టర్ గారికి,అధికారులకు విన్నవించడం జరిగింది అని అన్నారు.జిల్లా బంజారా భవన్ నిర్మాణం కోసం 50 లక్షల నిధులు మంజూరు కు ముఖ్యమంత్రి గారిని, ప్రిన్సిపాల్ సెక్రటరీ నీ కోరడం జరిగింది అని,ప్రతి ఏడాది సేవాలాల్ జయంతి కి 10 లక్షల నిధులు కేటాయించాలని కోరడం జరిగింది అని అన్నారు.జగిత్యాల నియోజకవర్గం లో ఏకలవ్య పాఠశాల మంజూరు కోసం ఎంపీ గారితో కలిసి కేంద్ర మంత్రి నీ సైతం కలవడం జరిగింది అని గుర్తుచేశారు.ఈ కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్,మాజీ లైబ్రరీ డైరెక్టర్ చేట్పల్లి సుధాకర్, దశరత్ నాయక్, భూక్యా నరేందర్,అజ్మీరా సంతోష్ నాయక్ ,అరుణ్,ప్రభాకర్,నందు నాయక్, ధర్మాజీపేట్ చిరంజీవి,రాజు నాయక్,బంజారా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త

## ఎఫ్.ఎ మార్కులను పరిశీలించిన మానిటరింగ్ టీం

రాయికల్ ప్రభాతవార్త :



రాయికల్ మండలంలోని ఇటిక్యాల ఉన్నత పాఠశాల, మాడల్ స్కూల్లలో ఎఫ్.ఎ మార్కులను జిల్లా మానిటరింగ్ టీం సభ్యులు తాట్లవాయియి గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు బోగ రమేష్, ఇటిక్యాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు సీమలదారి సదాశివ్ లు పదవ తరగతి ఎఫ్.ఎ మార్కులను, రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుందని ప్రభుత్వ విద్యను, ప్రభుత్వ పాఠశాలలను పరిరక్షణ అందరి బాధ్యత అని అన్నారు. వార్షిక పరీక్షల్లో శతశాతం ఫలితాలు సాధించాలని ఆదిశగా విద్యార్థులు కష్టపడి చదివి ధైర్యం తో భయం లేకుండా పరీక్షలు వ్రాయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మానిటర్ టీం సభ్యులు చెరుకు మహేశ్వర శర్మ, బొమ్మకంటి రవి కుమార్, వేముగంటి గిరిధర్, మండలోజు రవీందర్, ఆర్.యు.పి.పి.రాష్ట్ర శాఖ సహాధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్, గాజంగి రాజేశం తదితరులు పాల్గొన్నారు.

# దుబ్బ రాజన్న జాతర

## -వివిధ శాఖల అధికారుల సమన్వయ సమావేశము

సారంగాపూర్ ప్రభాత వార్త :



మండలం లో ని పెంబట్ల కోనాపూర్ గ్రామ దుబ్బరాజేశ్వరస్వామి దేవస్థానం లో ఇ నెల 24 వ తేదీ నుండి మహాశివరాత్రి ఉత్సవాలు ప్రారంభ మవుతున్న సందర్బంగా మంగళవారం వివిధ శాఖల సమన్వయ సమావేశము తాహసిల్దార్ జమీర్ అధ్యక్షతన నిర్వహించారు ఎంపీడీవో గంగాధర్ సానిటేషన్, ట్యాంకర్ల ద్వారా నీటి నిర్వహణ బాధ్యతను తీసుకుంటున్నట్లు వెల్లడించారు విద్యుత్ ఏఈ ప్రవీణ్ భక్తులకు విద్యుత్ సరఫరా లో ఆటంకం కలగకుండా చూస్తానని తెలిపారు మెడికల్ సిబ్బంది, అగ్నిమాపక సిబ్బంది జాతరలో భక్తులకు అన్నివేళలా అందుబాటులో ఉంటామని తెలిపారు ఆర్టీసీ జగిత్యాల వారు భక్తుల సౌకర్యం ప్రతి పది నిమిషాలకు ఒక బస్సు ఉండేలా ఏర్పాటు చేస్తామని తెలిపారు పోలీస్ శాఖ వారు పూర్తి బందోబస్తు చేస్తామని జగిత్యాల (గ్రామీణ ) సిఐ కృష్ణా రెడ్డి, ఎస్సై దత్తాద్రి తెలిపారు దేవాలయ కార్యనిర్వహణ అధికారి వి.అనూష మాట్లాడుతూ భక్తులకు అవసరమగు చలువ పందిర్లు, చలివేంద్రములు,బస్టాండ్ సౌకర్యము, వివిధ శాఖల సిబ్బందికి శిబిరం లు ఏర్పాటు చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమం లో ఆయా ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు

# సహజ ప్రసవాలపై ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సమీక్ష సమావేశం

జగిత్యాల రూరల్ ప్రభాత వార్త:



జగిత్యాల మండలం రూరల్ గ్రామం కల్లేడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జిల్లా మాతా శిశు సంరక్షణా అధికారి డా.ముస్కు జైపాల్ రెడ్డి పలు ఆరోగ్య అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ సహజ ప్రసవాలను పెంచాలని ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే నార్మల్ డెలివరీలు చేయించాలని సూచించారు ఈ కార్యక్రమంలో పిహెచ్సి డా.సౌజన్య ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు

# శ్రీ లక్ష్మి గణేశ మందిర 24వ వార్షికోత్సవం సందర్భంగా రుద్ర హవనము, పంచసూక్త హవనం. పూర్ణాహుతి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా కేంద్రంలోని శ్రీ లక్ష్మీ గణేష్ మందిరంలో 24వ వార్షికోత్సవం సందర్భంగా స్థాపిత దేవత ఆరాధన అగ్ని ప్రతిష్ట నిర్వహించి మూలవిరాట్ అయిన శ్రీ లక్ష్మీ గణపతి స్వామివారికి దూర్వార్చన ప్రత్యేక పూజలను నిర్వహించి మంగళ హారతులను సమర్పించారు. ఈ సందర్భంగా మంగళవారం మధ్యాహ్నం 12 గంటలకు శ్రీ లక్ష్మీ గణేష్ మందిర 24వ వార్షికోత్సవం పురస్కరించుకొని రుద్రహోనము పంచసూక్త హవనము, బలిహరణం, పూర్ణాహుతి కార్యక్రమాన్ని వేద పండితులు తిగుళ్ళ విష్ శర్మ , ఆలయ అర్చకులు శంకర్ శర్మ నిర్వహించారు. ఈసందర్భంగా విశేష సంఖ్యలో భక్తులు పాల్గొని పూర్ణాహుతి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం శ్రీ లక్ష్మీ గణేష్ స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాదాలు అన్నప్రసాదాన్ని అందజేశారు, ఈనాటి కార్యక్రమంలో ఆలయ సభ్యులు కోటగిరి శ్రవణ్ కుమార్, కన్వీనర్ జిల్లా ప్రభాకర్, యాదగిరి మారుతీరావు, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ జి ఆర్ దేశాయ్, కోటగిరి రవీందర్, జక్కుల శ్రీనివాస్, సామాజిక కార్యకర్త తౌటు రామచంద్రం భక్తులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయిలో జగిత్యాల బిడ్డల ప్రతిభ

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



రాష్ట్ర స్థాయి కరాటే పోటీల్లో జగిత్యాల విద్యార్థులు ప్రతిభ కనబర్చి బంగారు పథకాలు సాధించారు.రాజన్న సిరిసిల్ల జిల్లాలో జరిగిన కరాటే రాష్ట్ర స్థాయి పోటీలు జరుగగా పట్టణానికి చెందిన కరాటే మాస్టర్, పోలీస్ కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు నేతృత్వలో పాల్గొన్న విద్యార్థులు 12 మంది బంగారు పథకాలు సాధించారు. వెంకటేశ్వర్లు తో పాటు విద్యార్థులను పలువురు అభినందించారు.

# ముస్లిం ఉద్యోగులకు రంజాన్ వెసులుబాటు

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త :

రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం వెసులుబాటు కల్పిస్తూ ఉత్తర్వులు జారీచేసిందని తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ తెలిపారు.మార్చి 2వ తేదీ నుంచి మార్చి 31 వరకు వారంతా సాయంత్రం 4 గంటలకే కార్యాలయాల నుంచి వెళ్లి పోవచ్చని ఆ ఉత్తర్వుల్లో పేర్కొందని ముస్లిం ఉద్యోగుల సమాచారం కోసం హరి ఆశోక్ కుమార్ తెలిపారు.

# ఇటిక్యాల బిఆర్ఎస్ గ్రామశాఖ ఆధ్వర్యం లో ఆత్మీయ సమ్మేళనం

రాయికల్ ప్రభాతవార్త:

రాయికల్ మండలంలోని ఇటిక్యాల గ్రామంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ



ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం నిర్వహించారు.. ముఖ్యఅతిథిగా జగిత్యాల జిల్లా తొలి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ దావవసంత సురేష్ హాజరైనారు.. ఈ సందర్భంగా దావ వసంత మాట్లాడుతూ ఇటిక్యాల గ్రామంలో బిఆర్ఎస్ కార్యకర్తలు అందరూ ఐకమత్యంగాఉండి జిల్లాలోనే ఆదర్శవంతంగా నిలుస్తున్నారని, ప్రతి కార్యకర్తకు టిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని అధైర్యపడవద్దని ఆమె అన్నారు.. అనంతరం అందరికీ అన్నదానము పంపిణీ చేశారు.. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు ప్రతాపరెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, యూత్ అధ్యక్షులు చంద్రశేఖర్ యాదవ్, పార్టీ మండల అధ్యక్షులు బర్కం మల్లేష్ యాదవ్, మండల మహిళా అధ్యక్షురాలు స్పందన, మండల నాయకులు, మండల మహిళా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, యువకులు, గ్రామ శాఖ మహిళా సభ్యులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ అభ్యర్థి అంజి రెడ్డిని గెలిపించాలని ప్రచారం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా కేంద్రంలో గీతావిద్యా లయం, రామాలయం గ్రౌండ్ వాకర్స్ లతో బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థులు చిన్న మైలు అంజిరెడ్డి, మల్కా కొమురయ్య లను గెలిపించాలని మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని కోరుతూ గ్రాడ్యుయేట్స్ టీచర్స్ ను వాకర్స్ అసోసియేన్స్ సభ్యులను కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గ ప్రబారి అమలాపురం రాజేష్, ఎమ్మెల్సీ ఎన్నికల నియోజకవర్గ కన్వీనర్ నలువాల తిరుపతి, పట్టణ అధ్యక్షులు కొక్కు గంగాధర్, సిరికొండ రాజన్న, కయితీ శంకర్,రాపర్తి రాజు,రాము బైరి రాజేందర్ తదితరులు ఉన్నారు.

# విద్యార్థులు చదువుపై శ్రద్ధ వహించాలి

### కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్





మెట్ పల్లి, ప్రభాతవార్త:

నేటి తరం విద్యార్థులు చదువు పై శ్రద్ధ వహిస్తే ఉన్నత స్థాయి లో నిలదొక్కుకోవడం సాధ్యం అవుతుంది అని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు. పట్టణం లోని నరేందర్ రెడ్డి గార్డెన్ లో మంగళవారం నరేంద్ర జూనియర్ కళాశాల విద్యార్థులకు జరిగిన వీడ్కోలు వేడుకలకు ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ.. బాలికలు చదువు ఆపకుండా ఉన్నత చదువులు చదివి మగవారికి దీటుగా ఉద్యోగాలు చేయాలన్నారు. విద్యార్తులు చెడు వ్యస నాలకు దూరంగా ఉండి తల్లి తండ్రులకు మంచి పేరు తీసుకరావాలని, గతంలో జరిగిన పరీక్షల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ఎమ్మెల్యే బహుమతులు ప్రధానం చేసి అభినందించారు. అనంతరం విద్యార్థులు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమం లో ప్రిన్సిపాల్ వై. వెంకటేశ్వర్ రావు, డైరెక్టర్ అంజయ్య, లెక్చరర్ లు సంతోష్, శివ, రాజ్ కుమార్, నరేష్, అనిల్, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## మెట్‌పల్లి వార్త



## అక్రమ ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు

-జిల్లా శివారులో చెక్ పోస్ట్ ఏర్పాటు

-మెట్‌పల్లి సిఐ నిరంజన్ రెడ్డి

మెట్ పల్లి,ప్రభాతవార్త:






మెట్ పల్లి సర్కిల్ పరిధిలో అక్రమ ఇసుక రవాణా కు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని,అక్రమ ఇసుక రవాణా కు అడ్డుకట్ట వేసేందుకు జిల్లా శివారు బండ లింగాపూర్ గండి హనుమాన్ ఆలయం వద్ద రెవెన్యూ, పోలీసు శాఖ ఆధ్వర్యంలో చెక్ పోస్ట్ ఏర్పాటు చేసినట్లు సిఐ నిరంజన్ రెడ్డి అన్నారు.మల్లాపూర్ మండలం లోని సాత్నార నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను మంగళవారం పట్టుకోవడం జరిగిందని సిఐ నిరంజన్ రెడ్డి తెలిపారు. ఇందులో ఒకటి పట్టణ శివారులోని రైల్వే బ్రిడ్జి వద్ద, మరొకటి వెంపేటలో పట్టుకున్నట్లు సిఐ తెలిపారు.అలాగే ట్రాక్టర్ యజమానులు ప్రశాంత్, మురళి, డ్రైవర్ బాలయ్య ల పై మెట్పల్లి ఎస్ ఐ కిరణ్ కుమార్ కేసు నమోదు చేసినట్లు,తదుపరి చర్యల నిమిత్తం ఇసుకను తహసీల్దార్ కు,ట్రాక్టర్, యజమానుల పై చర్యల నిమిత్తం కోర్టుకు పంపినట్లు సిఐ తెలిపారు. మెటుపల్లి సర్కిల్ పరిధిలో అక్రమంగా ఇసుక రవాణా చేయడం ట్రాక్టర్, లారీల యజమానులు మానుకోవాలని,లేదంటే లేకుంటే కఠిన చర్యలు ఎదుర్కోవలసి ఉంటుందని అన్నారు.

## ప్లాస్టిక్ కవర్లు వాడితే భారీ జరిమానా

మెట్‌పల్లి అర్బన్ ప్రభాతవార్త:



స్పెషల్ ఆఫీసర్ గౌతమ్ రెడ్డి ఆదేశం ప్రకారం మెట్ పల్లి పట్టణంలోని పలు దుకాణాలలో బేకరీలపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించి వారు వినియోగిస్తున్న సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను స్వాధీన పరుచుకొని సుమారు 2500 రూపాయలు జరిమానాలు విధించడంతో పాటు బట్ట సంచుల వాడాలని ఆదేశించారు మరియు కూరగాయల అమ్మే వ్యాపారులకు ప్లాస్టిక్ గురించి అవగాహన చేయడం అయినది దీనిని ఉద్దేశించి మున్సిపల్ కమిషనర్ టి మోహన్ మాట్లాడుతూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను పూర్తిస్థాయిలో నిషేధించి జూటు బ్యాగులు వాడాలని తెలిపారు కూరగాయలు అమ్మే చిరు వ్యాపారులు మీరిచ్చే కూరగాయలను ప్రజలు ఇంటి నుండి జూటు బ్యాగులు తెచ్చుకోవాలని చిరు వ్యాపారులు ప్రజలకు విన్నవించాలని తెలిపారు సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడినచో ఐదు వేల నుండి 50 వేల వరకు జరిమానా విధించబడునని తెలిపారు ప్లాస్టిక్ వాడకుండా వ్యాపారులు సహకరించాలని తెలిపారు పర్యావరణాన్ని కాపాడే బాధ్యత మన అందరిదీ దుకాణదారులందరూ ట్రేడ్ లైసెన్స్ తీసుకోవాలని లేనియెడల భారీ జరిమానాలు విధించడంతో పాటు దుకాణాలు సీజ్ చేయడం జరుగుతుంది అని ఆయన తెలపడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఇంచార్జి శానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్, హెల్త్ అసిస్టెంట్ ప్రవీణ్, జూనియర్ అసిస్టెంట్లు విజయ్, శ్రీనివాస్, ముజీబ్, ,పున్నం నాయక్, అశోక్, నిజాం,ప్రశాంత్, మహిపాల్ పాల్గొన్నారు.

## మెట్‌పల్లి గీత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్ష ఉపాధ్యక్ష ఎన్నికలు ఏకగ్రీవం

మెట్‌పల్లి టౌన్ ప్రభాతవార్త:



మెట్‌పల్లి గీత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్ష ఉపాధ్యక్ష ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయని ఎన్నికల అధికారి అసిస్టెంట్ రిజిస్టర్ సిహెచ్ మల్లేశం తెలిపారు అయన ఆధ్వర్యంలో గీత పారిశ్రామిక సహకార సంఘం మెట్పల్లి నూతన అధ్యక్షులుగా పూదరి సుధాకర్ గౌడ్, ఉపాధ్యక్షులుగా చర్లపల్లి రాజేశ్వర్గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నిక జరిగినట్టు తెలిపారు . అలాగే డైరెక్టర్లుగా ఇద్దరూ మహిళలు ఏకగ్రీవం జరిగినట్టు ఏడుగురు డైరెక్టర్లు ఎన్నికల్లో గెలుపొందినట్టు తెలిపారు. డైరెక్టర్లుగా చెర్లపల్లి సత్యమ్మ. అంగ లక్ష్మీబాయి. ఎనుగందుల శ్రీనివాస్ గౌడ్ గుండావేని ప్రణయ్ గౌడ్ , పొన్నం శ్రీనివాస్ గౌడ్, గొట్టిపర్తి రాజేందర్ గౌడ్ , బక్కూరి రమేష్ గెలుపొందారు . వీరికి ఎన్నికల అధికారి సిహెచ్ మల్లేశం నియామక పత్రం అందజేశారు . నూతనంగా అధ్యక్షులుగా ఉపాధ్యాయులకు ఎన్నికైన వారిని సంఘ సభ్యులు ఘనంగా సన్మానం చేశారు తమ ఏకగ్రీవంగా ఎన్నిక సహకరించిన డైరెక్టర్లకు గీత కార్మిక సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో పుల్ల చిన్నయ్య గౌడ్, పూదరి శ్యామ్ గౌడ్ చర్ల పెల్లి హనుమాన్ల గౌడు ,సుద్దాల వెంకటనారాయణ గౌడ్ ,ముంజే సత్య నారాయణ గౌడ్ , గొట్టిపడత చంద్రయ్య గౌడ్, కోటగిరి అనిల్ గౌడ్, చర్లపల్లి అరుణ్ దీప్ గౌడ్ ,అంగ రవి గౌడ్ మాదాసు శ్రీను గౌడ్ పుల్ల శేఖర్ చిన్న అంజయ్య గంగారం వెంకటేశ్వర్లు వందల శ్రీనివాస్ రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు

## దేశ వ్యాప్తంగా బిసి కుల గణన చేపట్టాలి

మెట్‌పల్లి అర్బన్ ప్రభాతవార్త:



దేశవ్యాప్తంగా జరిగే కుల గణనలో బిసి కుల గణనను ప్రత్యేకంగా చేపట్టాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. మెట్ పల్లిలో మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ కుల గణనలో బీసీ లెక్కలు తీసి జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లను పెంచాలని డిమాండ్ చేశారు. రాయితీలతో రాజీ పడకుండా బీసీలు రాజ్యాధికారం కోసం పోరాడాలన్నారు. కులాలుగా ఐక్యమై రాజకీయంగా బీసీలు సంఘటితం కావాలని, జెండాలు మోసే పదవులు కాకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నామినేటెడ్ పోస్టుల్లో, పాలనపరమైన పదవుల్లో బీసీలకు సరైన ప్రాతినిధ్యం కల్పించాలని కోరారు. దేశవ్యాప్తంగా జరిగే జాతి జన గణనలో బిసి కులగణన చేపట్టి జనాభా దామాషా ప్రకారం విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో రిజర్వేషన్లు పెంచాలని ఆ దిశగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందనీ, ఇచ్చిన హామీని నెరవేర్చేందుకు సిఎం రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా చోరువ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. బిసిల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం బిసిలకు ప్రత్యేకంగా మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేసి రూ. 50 వేల కోట్ల నిధులను కేటాయించాలని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్, బీసీ యువజన సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు కనకాల శ్యాం కురుమ, బిసి విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షుడు తాటికొండ విక్రమ్ గౌడ్, మెట్ పల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పుప్పాల లింబాద్రి, శేర్ నర్సా రెడ్డి, నాయకులు మహ్మద్ ఖుతుబోద్దీన్ పాషా, ఖాజా అజీమ్, ఆకుల ప్రవీణ్, విజయ్ పటేల్, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించండి

మెట్‌పల్లి అర్బన్ ప్రభాతవార్త:

ఎమ్మెల్సీ ఎలక్షన్ ప్రచారంలో భాగంగా హైదరాబాద్ కు చెందిన పలువురు నాయకులు మెట్టుపల్లిలో ప్రచారంలో పాల్గొన వారిని వంజర సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బొమ్మల శంకర్ మర్యాద పూర్వకంగా బిజెపి పార్టీ ఎల్బీనగర్ ఇంచార్జ్ రంగారెడ్డి జిల్లా పార్టీ అధ్యక్షులు సామ రంగారెడ్డి మరియు దిల్షుక్ నగర్ కార్పొరేటర్ బద్దం ప్రే మహేందర్ రెడ్డి ఎమ్మెల్సీ ఎలక్షన్లో ప్రచారంలో భాగంగా మెట్పల్లికి రావడం జరిగింది ఈ సందర్భంగా బొమ్మల శంకర్ అలాగే బిజెపి నాయకులు మర్యాద పూర్వకంగా శాల్వాతో సన్మానం చేశారు. ఈ సమావేశంలో చెట్లపెల్లి సుఖేందర్ గౌడ్ బిజెపి పట్టణ అధ్యక్షులు బొడ్ల రమేష్ నల్ల వెంకటేశ్వర్లు నాగేశ్వర్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు



## ఆర్మీ జవాను సన్మానించిన పలు సంఘాలు

మెట్‌పల్లి అర్బన్ ప్రభాతవార్త:

దేశ రక్షణ కోసం నిరంతరం బార్డర్లో రక్షణగా ఉంటూ మెట్పల్లి 21 వార్డు దుబ్బ వాడ లో నివాసం ఉంటున్న దానవీర గంగాధర్ కుమారుడు దానవీర మనోజ్ మంగళవారం మెట్పల్లి రావడంతో వారి స్వగృహంలో ఘనంగా సన్మానం చేశారు . అనంతరం పలువురు మాట్లాడుతూ మన దేశం కోసం ధర్మం కోసం దేశ ప్రజలను దేశాన్ని రక్షించడం కోసం ఎంతోమంది సైనికులు వారి ప్రాణాలు పణంగా మన దేశాన్ని కాపాడుతున్న వీర సైనికులకు మనమందరం కూడా వారికి తోడు ఉండాలని అన్నారు . ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఎంఈఓ ఆనందరావు, రాష్ట్రీయ సయసక సంఘం కుటుంబాల ప్రబోద్ధం ప్రముఖ గుంటుక గంగాధర్ , గుండు ప్రభాకర్ ఆర్ఎస్ఎస్ నాయకులు తోపు నాగయ్య ,బెజ్జారపు మురళి ,తోకల సత్య నారాయణ ,గుండు మోహన్ ,డాక్టర్ చెన్నయ్య, తదితరులు పాల్గొన్నారు



# కులగనణ రీసర్వే లో కేటీఆర్ పాల్గొనాలి

## బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న కులగనన రిసర్వే లో మాజీ మంత్రి బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొనాలని పర్శ హన్మాండ్లు కేటీఆర్ కు విజ్ఞప్తి చేశారు. మంగళవారం పట్టణంలోని బీసీ భవన్ లో నిర్వహించిన సమావేశంలో పర్శ హన్మాండ్లు మాట్లాడుతూ గతంలో విద్యా , ఉద్యోగ , ఆర్థిక , రాజకీయ , కులగణలో మాజీ మంత్రి కేటీఆర్ పాల్గొనలేదని అపవాదు ఉన్నదన్నారు. అపవాదు ను తొలగించుకునేందుకు కేటీఆర్ కు రీ సర్వే పాల్గొన్నారు. కేటీఆర్ పాల్గొని వివరాలను నమోదు చేసుకొని సామాజిక మాధ్యమాలకు విడుదల చేయాలన్నారు . అసెంబ్లీలో జరిగిన బీసీ కులగణన పై జరిగిన చర్చలో కేటీఆర్ మాట్లాడుతూ బీసీ కులగణన తప్పులతడకగా ఉన్నదని పూర్తిగా జరగలేదని తూతూ మంత్రంగా ఈ సర్వే చేసి ఏదో తీర్మానం చేసి కేంద్రానికి పంపి కాంగ్రెస్ ప్రభుత్వం చేతులు దులుపుకునే ప్రయత్నం చేస్తుందని అలా అయితే బీసీలు నష్టపోతారని బీసీ బిల్లు పెట్టి అసెంబ్లీలో చట్టం తేవాలని డిమాండ్ చేసినారని అన్నారు. రి సర్వే లో పాల్గొని నిరూపించుకోవాలని ఈ సందర్భంగా కేటీఆర్ కు విజ్ఞప్తి చేశారు, తెలంగాణ ప్రభుత్వం రిసర్వే చేస్తున్న సందర్భంగా కులగణలో గతంలో ఎవరైతే నమోదు చేసుకోలేదో వాళ్ళందరూ ఈనెల16 , 28 వరకు తమ వివరాలను నమోదు చేసుకొని విజయవంతం చేయాలని అన్నారు . చేసిన కులగనన పైన మా బీసీ సంక్షేమ సంఘం ,బీసీ కుల సంఘాలు మరియు అన్ని ప్రతిపక్ష రాజకీయ పార్టీలు కులగననా సరిగా చేయలేదని తప్పులతడక అనీ పునసమీక్షించి రి సర్వే చేయాలని అనేకమైన నిరసన కార్యక్రమాలు కాంగ్రెస్ ప్రభ్నుత్వ పై డిమాండ్ చేశామన్నారు, మా సంఘాల విజ్ఞప్తి తో రాజకీయ పార్టీల ఒత్తిడి మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం బేషజాలం కు పోకుండా రీ సర్వే కు ఆదేశించారన్నారు . రి సర్వేకు ఆదేశించడం పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి రేవంత్ రెడ్డికి బీసీ సంఘాల పక్షాన ధన్యవాదాలు తెలిపారు . మొదటిసారి కులగనన తర్వాత రాజకీయ పార్టీల , బీసీ సంఘాల విజ్ఞప్తి మేరకు అధికార పార్టీ రిసర్వే చేయడం గొప్ప విషయం అన్నారు . కులగనరీ సర్వేలో బీసీలందరూ పాల్గొని విజయవంతం చేయాలన్నారు . ఈ సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు వీరవేణి మల్లేశ్ యాదవ్, పట్టణ అధ్యక్షుడు తడిక కమలాకర్, జిల్లా నాయకులు తోట్ల రాములు, తిరుపతి, బచ్చు ప్రసాద్ ,రవి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## సిరిసిల్ల వార్త

## కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపుకై ప్రచారం

గంభీరావుపేట, ప్రభాతవార్త:



పట్టభద్రుల కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి ఊట్కూరి నరేందర్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ గంభీరావుపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు మంగళవారము ప్రచారం నిర్వహించారు. మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మహమ్మద్ హమీద్ అధ్యక్షతన నాయకులు సమావేశమై అనంతరం ప్రచారం చేశారు. కాంగ్రెస్ పార్టీ తోనే ఉద్యోగాలు అభివృద్ధి సాధ్యమని పట్టభద్రులైన ప్రతి ఒక్కరిని నేరుగా కలిసి ఓటును అభ్యర్థించారు. మొదటి ప్రాధాన్యత ఓటు నరేందర్ రెడ్డి కి వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రచారంలో సిరిసిల్ల ఇంచార్జ్ ఆనంద్ తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విద్యా సంస్థల్లోనే చదవాలి

ప్రభాతవార్త ,ఇల్లంతకుంట:



ప్రభుత్వ విద్యా సంస్థల్లో నే సరైన విద్య నభ్యసించవచ్చుని స్థానిక జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ దేవరాజు పేర్కొన్నారు . ఇల్లంతకుంట , వల్లంపట్ల , కందికట్కూరు , పోత్తూరు , గాలిపెల్లి గ్రామాల ఉన్నత పాఠశాలలను ఆయన మంగళవారం సందర్శించారు . విద్యార్థులకు కళాశాలలో గల సౌకర్యాల గూర్చి వివరించారు . సువిశాలమైన తరగతి గదులు , ప్రతి తరగతి గదిలో ఫ్యాన్లు లైటింగ్ సదుపాయం ఉందన్నారు . అర్హత , అనుభవం కలిగిన అధ్యాపక బృందం చే కార్పొరేట్ కు ధీటుగా బోధన అందించబడుతుందని తెలిపారు . ఎన్ ఎస్ ఎస్ జాతీయ సేవా పథకం కార్యక్రమాల నిర్వహణ జరుగుతుందని పేర్కొన్నారు . అధునాతనమైన సైన్సు , ఒకేషనల్ ల్యాబ్ , కంప్యూటర్ ల్యాబ్ మరియు గ్రంథాలయ సదుపాయం ఉందని చెప్పారు . గ్రామీణ ప్రాంత విద్యార్థులకు అనుకూలంగా ఉన్న ప్రభుత్వ కలశాలలో చేరాలని పదవతరగతి విద్యార్థులకు ప్రిన్సిపాల్ సూచించారు.

## బిజెపి అభ్యర్థుల గెలుపు కోసం ప్రచారం

ఇల్లంతకుంట , ప్రభాతవార్త:

బీజేపనీ ఎమ్మెల్సీ అభ్యర్థుల గెలుపు కోసం కార్యకర్తలు మంగళవారం ఆయా గ్రామాల్లో ప్రచారం చేశారు . మండల అధ్యక్షులు భూమల్ల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో మండల కేంద్రముతో పాటు , కందికట్కూర్ , పోత్తూరు గ్రామాలలో పట్టభద్రుల మరియు టీచర్స్ ఎమ్మెల్సీ ఓటర్లను కలిసి అంజిరెడ్డి , మల్క కొమురయ్య లను గెలిపించాలని ఓటర్లను కోరారు . ఈ కార్యక్రమంలో మానకొండూరు పట్టభద్రుల నియోజకవర్గ ఇన్చార్జ్ ఈనుగొండ నాగేశ్వర్ రెడ్డి , మానకొండూరు టీచర్స్ ఇంచార్జ్ గుర్రాల వెంకటరెడ్డి , బీజేవైఎం నాయకులు నేమూరి ఆంజనేయులు గౌడ్ , నాగసముద్రల సంతోష్ , శ్రీకాంత్ , దేశెట్టి శ్రీనివాస్ , బత్తిని సాయి గౌడ్ , మేకల మల్లేశం , అమ్ముల అశోక్ , బత్తిని స్వామి , తిప్పారపు శ్రావణ్ , గుంటి మహేష్ , చక్రాల కార్తీక్ , చిమ్మనగొట్టు శ్రీనివాస్ పాల్గొన్నారు .

## బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థుల గెలుపుకై నాయకులు ప్రచారం

గంభీరావుపేట: ప్రభాతవార్త:



గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి చిన్నమైల్ అంజిరెడ్డి, టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమురయ్య లను గెలిపించాలని కోరుతూ గంభీరావుపేట మండల కేంద్రం లో బిజెపి నాయకులు మంగళవారం ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్సీ ఎన్నికల మండల ఇంచార్జ్ మద్దుల రాజిరెడ్డి ఆధ్వర్యంలో బిజెపి నాయకులు పట్టభద్ర ఓటర్లను నేరుగా కలిసి ఓట్లను అభ్యర్థించారు. ఎమ్మెల్సీ అభ్యర్థులుగా పోటీ చేస్తున్న అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని గ్రాడ్యుయేట్ ఓటర్లను అభ్యర్థించారు. బిజెపితోనే దేశాభివృద్ధి సాధ్యమని ప్రచారం ద్వారా వివరించారు. కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి దేవసాని కృష్ణ, మండల ప్రధాన కార్యదర్శి కృష్ణ కాంత్ యాదవ్, సీనియర్ నాయకులు రాజు గౌడ్, పత్తి స్వామిరాజ్, రాజిరెడ్డి, రవి గౌడ్, సర్వోత్తమ్, డాక్టర్ సత్యనారాయణ, ఎర్ర భాస్కర్, నరసింహులు, రమేష్, కోక్కు దేవేందర్, రాజు పుల్య నాయక్ రాజయ్య లతోపాటు పలువురు ప్రచారంలో పాల్గొన్నారు.

## ఐకెపి కార్యాలయంకు వసతుల కొరకు కలెక్టర్ కు వినతి


ఓదెల ప్రభాతవార్త:



ఓదెల మండలంలోని మల్లికార్జున మండల సమైక్య స్త్రీ శక్తి కార్యాలయం నందు మండలంలోని మహిళా సంఘ సభ్యులతో సమావేశం లు జరుగుతూ ఉంటాయి మహిళలకు సంబంధించిన సంఘాలు, గ్రామ సంఘాలు ,మండల సమైక్య కార్యకలాపాలు నిర్వహిస్తాం కార్యాలయంలో నీటి వసతి లేదు మరుగుదొడ్డి ఒకటే ఉన్నందున మహిళలు సమావేశం కు వచ్చినప్పుడు మరియు కార్యాలయంలో పనిచేసే మహిళా సిబ్బంది కూడా ఇబ్బంది పడుతున్నారు కావున కార్యాలయానికి మరుగుదొడ్డి మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ కు ఏపీఎం లతామంగేశ్వరి వినతి అందజేసినారు

## బాధిత కుటుంబాల పరామర్శ

ఇల్లంతకుంట, ప్రభాతవార్త:



మండలములోని ఆయా గ్రామాలలో మరణించిన వారి కుటుంబాలను బిటిఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు తిరుపతి రెడ్డి మంగళవారం పరామర్శించారు . దాచారము లో జక్కుల మల్లేషం ,ఇల్లంతకుంట లో దాసరి లక్ష్మి , పొత్తూర్ లో పోకల మణెమ్మ , కందికట్కూర్ లో నక్క లచవ్వ , గాలిపెల్లిలో కోమల అమిల ఆకస్మాత్తుగా మరణించగా వారి కుటుంబ సభ్యులను ఓదార్చి ఒక్కొక్క కుటుంబానికి 50 కేజీల బియ్యం అందించారు . ఁ కార్యక్రమంలో సూదుల కిషన్ , జక్కుల నవీన్ , జక్కుల యాదగిరి, రాహుల్, మిందే అశోక్ , జక్కుల నరేష్ , రొండ్ల కరుణాకర్ రెడ్డి , గజ్జల శ్రీనివాస్ , భూమల్ల ప్రశాంత్ , కర్ల అరుణ్ తదితరులు పాల్గొన్నారు .

## మాజీ హోం గార్డ్ కుటుంబానికి చేయూతనిచ్చిన ఎసిపి

ఓదెల ప్రభాతవార్త:

ఓదెల మండలం కోలనూర్ గ్రామంలో సోమవారం ప్రమాదవశాత్తు జరిగిన ఆగ్ని ప్రమాదంలో ఇల్లు కాలిపోవడంతో ఆ సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది మంగళవారం ఎ సి పి గజ్జి కృష్ణ పోలీస్ సిబ్బందితో కలిసి పరశిలించారు. పోలీసులు మీ కోసంలో బాగంగా ఇళ్లు కోల్పోయిన మాజీ హోం గార్డ్ కీర్తి శేషులు మాటూరి విజయ్ బార్య స్వర్ణ లతకు ఆర్థిక సహాయం గా ళ్ళి. 10,000/, 75 కిలోల బియ్యం, నెల రోజులకు సరిపోవు నిత్యావసరాల సరుకులు అందజేసి తమలో ఉన్న మానవత్వాన్ని చాటుకున్నారు ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ సి ఐ జి సుబ్బా రెడ్డి, పోత్కపల్లి ఎస్ఐ దికొండ రమేష్ పోలీస్ సిబ్బంది గ్రామస్థులు, పాల్గొన్నారు.



# కట్టుదిట్టంగా ప్రభుత్వ లక్ష్యాలను అధికారులు అమలు చేయాలి

**రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



ప్రభుత్వ లక్ష్యాలను అధికారులు కట్టుదిట్టంగా అమలు చేయాలని రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి అన్నారు. మంగళవారం రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి ప్రభుత్వ కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్లు జే.అరుణ శ్రీ, డి.వేణులతో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి పాల్గొన్నారు. త్రాగు నీటి సరఫరా, రబీ పంటలకు సాగు నీరు, డిమాండ్‌కు అనుగుణంగా విద్యుత్ సరఫరా, రేషన్ కార్డుల దరఖాస్తుల ధ్రువీకరణ, రైతు భరోసా పథకాల అమలు పై ముఖ్య కార్యదర్శి సుదీర్ఘంగా చర్చించి కలెక్టర్లకు పలు సూచనలు జారీ చేశారు. విద్యుత్‌పై రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి మాట్లాడుతూ, గత సంవత్సరం మార్చి నెలలో వచ్చిన అత్యధిక విద్యుత్ డిమాండ్ 15 వేల 623 మెగావాట్లు ప్రస్తుతం ఫిబ్రవరి మాసంలోనే వస్తుందని అన్నారు. 17 వేల మెగా వాట్ల పీక్ డిమాండ్ వచ్చిన సరఫరా చేసే విధంగా ఏర్పాట్లు జరిగాయని సిఎస్ తెలిపారు. వ్యవసాయం, గృహాలు, పరిశ్రమలకు నిరంతరాయ విద్యుత్ సరఫరా కొనసాగాలని, అవసరమైన మేర విద్యుత్తు అందుబాటులో ఉన్నందున ఎక్కడ ఎటువంటి లోటు రావడానికి వీలు లేదని సిఎస్ పేర్కొన్నారు. సబ్ స్టేషన్ వారిగా అదనపు విద్యుత్ పంపిణీ తట్టుకునేలా నూతన విద్యుత్ లైన్లు, ట్రాన్స్ ఫార్మర్ ల ఏర్పాటు పనులను ఫిబ్రవరి నెల వరకు పూర్తవుతున్నాయని సీఎస్ పేర్కొన్నారు. విద్యుత్ సరఫరా అంశంలో స్థానికంగా ఏవైనా ఇబ్బందులు ఎదురైతే వెంటనే పరిష్కరించాలని, డిమాండ్ మేరకు విద్యుత్ సరఫరా లో ఇబ్బందులు ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకుని రావాలని సి.ఎస్ కలెక్టర్లకు సూచించారు. ఫీడర్ల వద్ద సమస్యలతో గత సంవత్సరం కొన్ని ఇబ్బందులు ఎదుర య్యాయని,ఈ సంవత్సరం ఆ పరిస్థితి రాకుండా చూసుకోవాలని అన్నారు. మిషన్ భగీరథ, పట్టణాలలో అమృత్ క్రింద చేపట్టిన త్రాగు నీటి స్కీం, ఇతర త్రాగు నీటి స్కీంలకు, ఆసుపత్రులకు, వ్యవసాయ ఫీడర్లకు నిరంతరాయ సరఫరా ఉండే విధంగా ప్రత్యేకంగా పరిరక్షించాలని అన్నారు. జిల్లా కలెక్టర్లు తమ పరిధిలోని సబ్ స్టేషన్లను ఆకస్మిక తనిఖీ చేస్తూ, అక్కడ పరిస్థితులను పరిశీలిస్తూ ఉండాలని సి ఎస్ అన్నారు. రైతు భరోసా పై సీఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ, వ్యవసాయ యోగ్యమైన భూమికి రైతు భరోసా పథకం అమలుకు ప్రభుత్వం నిర్ణయించిందని, ఇప్పటి వరకు 3 ఎకరాల వరకు రైతులకు ఎకరానికి 12 వేల రూపాయలు చొప్పున పెట్టుబడి సహాయం అందించడని, 63 పట్టాదారులు సహాయం పొందారని అన్నారు. ప్రజా పాలన గ్రామ సభలలో కొన్ని సర్వే నెంబర్ లలో కొంత మేర సాగు భూమి వ్యవసాయేతర భూమి గా నమ్మోదెందని తమ దృష్టికి తీసుకుని వచ్చారని, నేడు వాటిని సరి చేసే అవకాశం రైతు భరోసా పోర్టల్ లో అందించామని అన్నారు. రైతు భరోసా పోర్టర్ లో మిగిలిన వ్యవసాయ భూముల నమోదు ప్రక్రియను జిల్లా కలెక్టర్లు 5 రోజులలో పూర్తి చేయాలని అన్నారు. రైతు భరోసా పై ఫిర్యాదులను పరిష్కరించేందుకు ఆ మండల వ్యవసాయ అధికారి వ్యవసాయ విస్తరణ అధికారి పరిధిలో గ్రీవెన్స్ ఏర్పాటు చేయాలని, రైతుల నుంచి వచ్చే ప్రతి ఫిర్యాదును పరిశీలించి వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సిఎస్ పేర్కొన్నారు. యాసంగి పంటకు అవసరమైన ఎరువులు సంపూర్ణంగా అందుబాటులో ఉన్నాయని, జిల్లాలలో ప్రతి మండలంలో అవసరమైన ఎరువుల స్టాక్ ఉండే విధంగా కలెక్టర్ పర్యవేక్షించాలని అన్నారు. జిల్లాలలో ఎక్కడైనా అవసరం ఉంటే వెంటనే సంప్రదించాలని, ఎక్కడైనా ప్యాక్ (పి.ఎ.సి.ఎస్) దగ్గర స్టాక్ లేకపోతే వెంటనే స్టాక్ అందించేలా చూడాలని అన్నారు. యాసంగి సాగు నీటి సరఫరా పై సీఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ,. ఆన్, ఆఫ్ విధానంలో చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని, నిర్దిష్ట ప్రణాళిక ప్రకారం సాగు నీరు రైతులకు అందాలని, ప్రతి నీటి చుక్కను వినియోగించుకోవాలని అన్నారు. ఎస్సారెస్పీ సాగు నీరు అందే కరీంనగర్, పెద్దపల్లి, వరంగల్ సూర్యాపేట, మహబూబాద్ జిల్లాలలో కలెక్టర్లు ప్రత్యేక శ్రద్ధ వహించి రాబోయే మూడు వారాలపాటు అప్రమత్తంగా ఉంటూ పంటలు కాపాడేందుకు కృషి చేయాలని అన్నారు. వేసవి కాలంలో త్రాగునీటి సరఫరా పై సిఎస్ శాంతి కుమారి సమీక్షిస్తూ, మిషన్ భగీరథ ద్వారా 25 వేల హబిటేషన్స్ కు త్రాగు నీటి సరఫరా చేస్తున్నామని అన్నారు. రాబోయే వేసవి కాలంలో త్రాగునీటి ఇబ్బందులు ఎట్టి పరిస్థితుల్లో రావద్దని అన్నారు. మిషన్ భగీరథ గ్రిడ్ నీటి సరఫరా కోసం సోర్స్ వద్ద అవసరమైన నీటి నిల్వలు ఉండేలా నీటిపారుదల శాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ చర్యలు తీసుకోవాలని అన్నారు. మిషన్ భగీరథ ఇబ్బందులు ఉన్న గ్రామాలలో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని అన్నారు. గతంలో ఉన్న నీటి సరఫరా స్కీములు, పంప్ సెట్ ల ద్వారా నీటి సరఫరాకు చర్యలు చేపట్టాలని, అవసరమైతే ప్రైవేట్ బోర్లను అద్దెకు తీసుకోవాలని అన్నారు. జిల్లాలో నీటి సమస్యలు ఉన్న ప్రాంతాలను ప్రత్యేకంగా పర్యవేక్షించాలని అన్నారు. రేషన్ కార్డు వెరిఫికేషన్ పై సీఎస్ శాంతి కుమారి సమీక్షిస్తూ, ప్రజా పాలన అర్జీలు, గ్రామ సభలలో వచ్చిన దరఖాస్తులు, మీసేవ కేంద్రాల ద్వారా వచ్చిన దరఖాస్తులు అన్నింటిని పరిశీలించి రేషన్ కార్డులు జారీ ప్రక్రియ వేగవంతం చేయాలని అన్నారు. రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న ప్రజలు మరొకసారి మీసేవ కేంద్రాలలో దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదని, ఆ దిశగా ప్రజలకు అవగాహన కల్పించాలని సిఎస్ తెలిపారు. ప్రస్తుతం ఎన్నికల కోడ్ లేని ఉమ్మడి రంగారెడ్డి, హైదరాబాద్ , మహబూబ్ నగర్ జిల్లాలలో నూతన రేషన్ కార్డుల జారీ ప్రక్రియ పూర్తి చేయాలని అన్నారు. ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత మిగిలిన జిల్లాల్లో కొత్త కార్డుల జారీ చేయాలని అన్నారు. రేషన్ కార్డులో స్మార్ట్ ని ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని ప్రభుత్వం మార్గదర్శకాలు ప్రకారం అర్హులైన అందరికీ రేషన్ కార్డులు అందేలా చూడాలని సిఎస్ తెలిపారు. రెసిడెన్షియల్ పాఠశాలలో తనిఖీలలో ఎదురయ్యే అనుభవాల పై నివేదిక అందించాలని సి ఎస్ తెలిపారు. ఈ సమావేశంలో సంబంధిత జిల్లా అధికారులు ,తదితరులు పాల్గొన్నారు.

# ఓదెల లో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్

ఓదెల ప్రభాతవార్త:



నిర్దేశిత పనులను మండలాల్లో ప్రతి అధికారి సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఓదెల మండలంలోని కొలనూర్ గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, నాంసాని పల్లి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రం, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, పొత్కపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, వ్యవసాయ సహకార సంఘం, ఓదెల మండల కేంద్రంలోని కేజీబీవీ ,ఎంపిడిఒ , తహసిల్దార్ కార్యాలయ తోపాటు,ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల తనిఖీ తర్వాత జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ఆరోగ్య కేంద్రం పరిధిలో ఎన్.సి.డి సర్వే పూర్తి చేయాలని అన్నారు. వైద్యశాఖ పరిధిలో చేపట్టే ప్రతి కార్యక్రమం పై ఆశా వర్కర్లకు సంపూర్ణ అవగాహన ఉండాలని అన్నారు. టీబీ లక్షణాలు ఉన్న ప్రతి ఒక్కరికి ఎక్స్ రే తీయించాలని అన్నారు. ఏ.ఎన్.సి రిజిస్ట్రేషన్ మహిళలను రెగ్యులర్ గా మానిటర్ చేయాలని అన్నారు. అంగన్వాడి కేంద్రాలలో పోషక లోపంతో ఉన్న విద్యార్థులను మానిటర్ చేస్తూ వారి ఎదుగుదలకు కృషి చేయాలని, ఆర్.బి.ఎస్.కే ద్వారా పరీక్షల నిర్వహించి ఆసుపత్రికి రిఫర్ అయిన పిల్లల ఆరోగ్య పరిస్థితు లను రెగ్యులర్ మానిటరింగ్ చేయాలని అన్నారు. పాఠశాలల తనిఖీలలో కొలనూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంజూరు చేసిన పనులను వెంటనే ప్రారంభించాలని కలెక్టర్ తెలిపారు. నాంసానిపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో వరద నీరు నిలవకుండా ముందు ప్లాట్ఫారం నిర్మించాలని, పొత్కపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో డయాస్ నిర్మాణం, ఇతర మరమత్తు పనులు చేపట్టాలని అన్నారు. ఓదెల మండల కేంద్రంలో కస్తూర్బా గాంధీ విద్యాలయంలో రెండు అదనపు తరగతి గదులు, అవసరమైన టాయిలెట్స్ నిర్మాణానికి చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు ఎంపీడీవో కార్యాలయంలో గ్రామాల త్రాగునీటి సరఫరా పై అధికారులతో కలెక్టర్ సమీక్షించి రాబోయే వేసవి కాలంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని అన్నారు పోత్కపల్లి వ్యవసాయ సహకార సంఘం వద్ద యూరియా నిల్వలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ అవసరమైతే ఇండెంట్ పెట్టి జిల్లా నుంచి తెప్పుకోవాలని, రైతులకు యూరియా గురించి ఎటువంటి ఇబ్బంది రాకుండా చూడాలన్నారు.ఈ తనిఖీల్లో జిల్లా కలెక్టర్ వెంట తాహసిల్దార్ సునీత,ఎంపీడీవో తిరుపతి, ఎంఈఒ రమేష్, ఏ ఈ పి ఆర్ జగదీష్, మండల వ్యవసాయ శాఖ అధికారి భాస్కర్, ప్రాథమిక ఆసుపత్రి వైద్యులు డాక్టర్ సంజనేష్ కుమార్ , డాక్టర్ ఎండి సాహబజ్ ఖాన్,ప్రోగ్రాం అధికారి డాక్టర్ సుధాకర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## హైకోర్టు జడ్జిని కలిసిన
# మెట్‌పల్లి న్యాయవాదులు

మెట్ పల్లి, ప్రభాతవార్త:



హైదరాబాద్ హైకోర్టులో హైకోర్టు జడ్జి , జగిత్యాల జిల్లా పోర్ట్ పోలియో జడ్జి ఈవి వేణుగోపాల్ ను మెట్పల్లి న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు పుప్పాల లింబాద్రి ఆధ్వర్యంలో మంగళవారం కలిసి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా మెట్పల్లి లో జిల్లా అడిషనల్ కోర్టు గురించి, కోర్టు నూతన కాంప్లెక్స్ భవనం మంజూరు గురించి వినతి పత్రం ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా హైకోర్టు జడ్జి వేణుగోపాల్ మాట్లాడుతూ..సమస్యల పట్ల సానుకూలంగా స్పందించి వెంటనే అమలు అయ్యేటట్లు చూస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు రాంబాబు, న్యాయవాదులు మగ్గిడి వెంకట నరసయ్య, సిహెచ్ ఆనంద్ గౌడ్ ,అశోక్ ,శేషు ప్రవీణ్ , హైకోర్టు న్యాయవాదులు కొమిరెడ్డి కరం , విజయ్ ఆజాద్,అల్లూరి దివాకర్ రెడ్డి ,పసునూరి మహేష్, శివ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు కోసం కృషి చేయాలి

**- వొడితల ప్రణవ్ బాబు**

**- ఎన్నికల్లో కష్టపడ్డ వారికి మంచి గుర్తింపు ఉంటుంది**

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:



రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపుకై కృషి చేయాలని హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వి. ప్రణవ్ బాబు మంగళవారం హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గంలోని జమ్మికుంట, కమలాపూర్, ఇల్లందకుంట, హుజురాబాద్ మండలాలలోని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడిచిన సంవత్సర కాలంలో ప్రభుత్వ నిరుద్యోగులకు 55 వేల పై చిలుకు ఉద్యోగాలు అందజేసిందని, 42 నియోజకవర్గాల కంటే ఈ నియోజకవర్గం నుండి భారీ మెజారిటీ ఇచ్చి హుజురాబాద్ నియోజకవర్గం అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. పట్టభద్రుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని, దీన్ని ఓటర్ల ఇంటికి వెళ్లి విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. ఇతర అభ్యర్థులకు, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డి కి చాలా తేడా ఉందని, విద్యాసంస్థల పేరుతే తన ఇంటి పేరుగా మార్చుకొని, పట్టభద్రుల సమస్యల పై శాసనమండలిలో చర్చిస్తారని, వాటి పరిష్కారం కృషి చేస్తారని అన్నారు. గతంలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు పట్టభద్రులను ఇబ్బందులకు గురి చేసిందని, సమయానికి జీతాలు ఇవ్వక వారి జీవితాలతో ఆడుకుందని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ ఉద్యోగులకు ఒకటో తారీఖే జీతాలు అందజేస్తున్నామని తెలిపారు. బిజెపి పార్టీ ప్రభుత్వరంగ సంస్థలను నిర్వీర్యం చేస్తూ ప్రైవేటీకరణను ప్రోత్సహిస్తుందని, దేశంలో ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. ప్రభుత్వ రంగంతో పాటు ప్రైవేట్ రంగంలో కూడా ఉద్యోగ అవకాశాలకు ప్రభుత్వం చిత్తశుద్ధి ఉందని, దీనికి సూచికగా ఇటీవలి దావోస్ పర్యటన చేసిన సీఎం రేవంత్ రెడ్డి, ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు భారీగా పెట్టుబడులు తీసుకురావడమే నిదర్శనమని అన్నారు. రాబోయే మూడు, నాలుగు నెలల్లోనే జాబ్ క్యాలెండర్ ప్రకటన చేస్తామని తెలిపారు. ఎన్నికల్లో కష్టపడ్డ వారికి మంచి గుర్తింపు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వివిధ మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కరీంనగర్ వార్త

## టెన్త్ లో 100 శాతం ఉత్తీర్ణతకు కృషి చేయాలి

## విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలి కలెక్టర్ పమేలా సత్పతి

**కరీంనగర్,ప్రభాతవార్త:**

రానున్న పదవతరగతి పరీక్షల పట్ల ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించి విద్యార్థులు నూరు శాతం ఫలితాలు సాధించేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. పదవ తరగతి పరీక్షలకు సన్నద్ధతపై మంగళవారం మండల విద్యాధికారులతో కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గత సంవత్సరం పదవ తరగతి డ్రాప్ అవుట్ అయిన విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. వారికి అవసరమైన స్టడీ మెటీరియల్ అందించాలన్నారు. పదవ తరగతి విద్యార్థుల తల్లిదండ్రులతో ప్రత్యేకంగా మాట్లాడి పరీక్షలు పూర్తయ్యే వరకు క్రమం తప్పకుండా పాఠశాలకు పంపవలసిందిగా కోరాలని అన్నారు. నాలుగు మోడల్ ప్రశ్నపత్రాలను ప్రత్యేకంగా తయారుచేసి విద్యార్థులతో ప్రాక్టీస్ చేయించాలని ఎంఈఓ లకు సూచించారు.పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని, ప్రభుత్వ పాఠశాలల్లో ఇందుకు అవసరమైన సౌకర్యాలను కల్పించాలని ఎంఈఓలను ఆదేశించారు. ఫ్యాన్లు, లైట్లు, తాగునీరు వంటి వసతులు ఏర్పాటు చేయాలన్నారు. సాయంత్రం విద్యార్థులు అలసిపోకుండా స్నాక్స్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు.మండల విద్యాధికారులు ప్రభుత్వ హాస్టళ్లను సందర్శించి విద్యార్థుల చదువును పర్యవేక్షించాలని అన్నారు. హాస్టల్ లోని విద్యార్థులకు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించాలని తెలిపారు.కామన్ డైట్ మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారో లేదో తనిఖీ చేయాలని ఆదేశించారు. పాఠశాలలు, హాస్టళ్లను శుభ్రంగా ఉంచాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ ప్రపుల్ దేశాయి, జిల్లా విద్యాధికారి జనార్దన్ రావు, జిల్లా బాలికల అభివృద్ధి అధికారి కృపారాణి, క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, సైన్స్ అధికారి జైపాల్ రెడ్డి, మండల విద్యాధికారులు పాల్గొన్నారు.




## గ్రాడ్యుయేట్స్ కు కొండంత అండ కాంగ్రెస్

### నిరుద్యోగ నిర్మూలనకు ముఖ్యమంత్రి కృషి

### కాంగ్రెస్ అభ్యర్థినిభారీ మెజార్టీతో గెలిపించాలి

### కాంగ్రెస్ నాయకుడు వెలిచాల రాజేందర్ రావు

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:**

గ్రాడ్యుయేట్స్, నిరుద్యోగులకు నిరంతరం కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని, రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయానికి గ్రాడ్యుయేట్స్ కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జ్ వెలిచాల రాజేందర్ రావు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తోనే నిరుద్యోగులకు న్యాయం జరుగుతుందని తెలిపారు. మంగళవారం వెలిచాల రాజేందర్ రావు మీడియాతో మాట్లాడుతూ నిరుద్యోగులకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అహర్నిశలు పాటు పడుతున్నారని చెప్పారు. దేశ చరిత్రలోనే అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే 55 వేల ఉద్యోగాలను కాంగ్రెస్ ప్రభుత్వం భర్తీ చేసిందని తెలిపారు. అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే ఏ రాష్ట్రంలోనూ ఇంత పెద్ద ఎత్తున ఉద్యోగాలు కల్పించలేదని, కేవలం తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం తోనే ఇది సాధ్యమైందన్నారు. గ్రాడ్యుయేట్లకు, నిరుద్యోగులకు కాంగ్రెస్ ప్రభుత్వం న్యాయం చేస్తుందని తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో గ్రాడ్యుయేట్లు, నిరుద్యోగులు కాంగ్రెస్ పార్టీకి అండగా నిలవాలని, ఇతర పార్టీ అభ్యర్థులకు ఓట్లు వేసి మోసపోవద్దని సూచించారు. ఇతర అభ్యర్థులు చెబుతున్న మోసపూరిత హామీలను నమ్మవద్దని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని ఎమ్మెల్సీ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిపించాలని గ్రాడ్యుయేట్లను కోరారు. ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో బిజెపి నాయకులు లేనిపోని హామీలు గుప్పిస్తూ గ్రాడ్యుయేట్లను మరోసారి మోసం చేసేందుకు వస్తున్నారని, వారి పట్ల జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. బిజెపి అధికారంలో ఉన్న రాష్ట్రంలో గ్రాడ్యుయేట్ల సమస్యల పరిష్కారానికి ఏ మేరకు కృషి చేశారో వెల్లడించాలని డిమాండ్ చేశారు. బిజెపి పాలిత రాష్ట్రాల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించకుండా ఇక్కడ మాత్రం అనేక హామీలు ఇస్తూ గ్రాడ్యుయేట్లను మోసం చేసేందుకు బిజెపి నేతలు వస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ అభ్యర్థి గెలిస్తేనే గ్రాడ్యుయేట్లు, నిరుద్యోగుల సమస్యల పరిష్కారం అవుతాయని, గ్రాడ్యుయేట్లు కాంగ్రెస్ పార్టీని ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆశీర్వదించాలని కోరారు. నిరుద్యోగులు, ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తున్నదని వెలిచాల రాజేందర్ రావు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగ నిర్మూలనకు పెద్ద ఎత్తున పరిశ్రమలు ఏర్పాటు చేస్తున్నదని చెప్పారు. అన్ని రంగాల్లో తెలంగాణ రాష్ట్రాన్ని అగ్రగామిగా తయారు చేసేందుకు అహర్నిశలు కృషి చేస్తున్నదని తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని గ్రాడ్యుయేట్లు అత్యధిక మెజార్టీతో గెలిపించాలని రాజేందర్ రావు కోరారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**తిమ్మాపూర్, ప్రభాత వార్త :**

నిరుపేదల కుటుంబాల వైద్యానికి ముఖ్యమంత్రి సహాయ నిధి (దిలీళినీ) ఎంతగానో అండగా ఉంటుందని మన్నెంపల్లి గ్రామానికి చెందిన లీడీ సలీమ బీ, నాంపెల్లి ఆంజనేయులు, దుర్గం శ్రీనివాస్, బీనపెల్లి నర్సయ్య, సుధగోని అశోక్ కుమార్, ఎడ్ల రమాదేవి, పొట్ట రవి లబ్ధిదారులకు సిఎం రిలీఫ్ ఫండ్ చెక్ లు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్,మానకొండూరు నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లిసత్యనారాయణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎస్ ఎల్ గౌడ్ గడ్డం శ్రీనివాస్ రెడ్డి లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు..అలాగే గ్రామ లోని పలు కుల సంఘాల అధ్యక్షుల రజక సంఘ సానగొండ సంపత్ పంబాల సన్మాన గుంటి శ్రీనివాస్ మాదిగ సన్మాన పొరండి మల్లేష్ ట్రాక్టర్ యూనియన్ అధ్యక్షులు సుదాగోని పర్శరాములు, పోతుగంటి శ్రీనివాస్ ని శాలువా తో ఘనంగా సన్మానించారు. అనంతరం నూతన సంవత్సర క్యాలెండర్ ను పార్టీ కార్యకర్తల ఆధ్వర్యంలో ఆవిష్కరించారు ఈ కార్యక్రమం లోమన్నెంపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తూముల శ్రీనివాస్ నాయి ప్రధాన కార్యదర్శి సుధాగోని శ్రీనివాస్ నాంపల్లి ఆంజనేయులు జేజేల సంపత్ పొట్ట శ్రీనివాస్ యాదవ్ తాళ్లపెల్లి కిరణ్ గౌడ్ దుర్గం శ్రీనివాస్ తాళ్ల పెల్లి కొమురయ్య బోయిని ఎల్లయ్య పార్నంది కిషన్ ఎండీ జఫర్ సానగొండ నరసింహ రాములు రావుల కృష్ణ గౌడ్ గుంటి మధుకర్ పార్నంది దుర్గయ్య గోదారి చిరణ్ కుమార్ బుర్ర వెంకటేష్ కామెర కనకయ్య ఉప్పులేటి రవీందర్ ఉప్పుల శ్రీనివాస్ అశోధ రాజమల్లు ఎండీ బషీర్ మచ్చ కొమురయ్య నాయకులు తదితరులు పాలుగోన్నారు.



## ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపిని ఓడించండి

**శంకరపట్నం, ప్రభాతవార్త**

ఈనెల 27న జరిగే శాసనమండలి ఉపాధ్యాయ, పట్టభద్రులు ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను ఓడించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మంగళవారం శంకరపట్నం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో వాసుదేవ రెడ్డి,



మాట్లాడుతూ,శాసన మండలి ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి బిఆర్ఎస్ లను ఓడించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా మెజార్టీ ప్రజలకు వ్యతిరేకంగా ఉందన్నారు. ఉత్పాదక రంగాలకు ముఖ్యంగా వ్యవసాయ రంగానికి నిధులు కోత విధించారని ఎరువుల సబ్సిడీకి 17 వేల కోట్లు కోత విధించారన్నారు. ఈ జిల్లా నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న కేంద్ర మంత్రి బండి సంజయ్ కరీంనగర్ జిల్లాకు నిధులు తీసుకురావడంలో పూర్తిగా వైఫల్యం చెందాడన్నారు. ఇప్పటికైనా రైతులకు కనీస మద్దతు ధర చట్టం చేయాలని డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు, మండల కార్యదర్శి వెల్మారెడ్డి రాజిరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు కొప్పుల శంకర్, మండల కమిటీ సభ్యులు పిట్టల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## సమతుల ఆహారం పై అంగన్వాడి టీచర్ లకు అవగాహన..

**తిమ్మాపూర్, ప్రభాత వార్త :**

ఆరోగ్యకరమైన జీవితానికి అవసరమయ్యే సమతుల ఆహారంపై అంగన్వాడీ టీచర్ లకు మంగళవారం ఎల్ఎండిలోని దుర్గాబాయి మహిళా శిశు వికాస కేంద్రంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇన్స్టిట్యూట్ ఫర్ గ్లోబల్ డెవలప్మెంట్ ఆశీర్వాద్ స్మార్ట్ ఇండియా ప్రాజెక్టులో భాగంగా కరీంనగర్ జిల్లా లోని ఐసిడిఎస్ సిడిపిఓ, సూపర్వైజర్, అన్ని సెక్టర్ లోని అంగన్వాడి టీచర్లకు సమతుల ఆహారం ఆవశ్యకత అయోడిన్ లోపం గురించి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి సబిత హాజరై మాట్లాడుతూ అయోడిన్ లోపం ఉంటే శారీరక ఎదుగుదల లోపిస్తుంది, గర్భిణీలు బాలింతలు అయోడిన్ ఉండే పౌష్టికా ఆహారం ప్రతిరోజు తీసుకునేలా చూడాలని అన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో నేర్చుకున్న అంశాలను వారి వారి అంగన్వాడీ పరిధిలోని మహిళలకు అవగాహన కల్పించాలని తెలియజేశారు. అనంతరం డాక్టర్ ప్రసాద్ మాట్లాడుతూ అయోడిన్ లక్షణాలు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు. ఇన్స్టిట్యూట్ ఫర్ గ్లోబల్ డెవలప్మెంట్ కరీంనగర్ జిల్లా కోఆర్డినేటర్ మిట్టపల్లి లిటిల్ అయోడిన్ యొక్క ఉపయోగాలు వాటి వలన కలిగే రుగ్మతల గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో పోషన్ అభియాన్ సిబ్బంది నాగరాజు ప్రమీల అలాగే ఇన్స్టిట్యూట్ ఫర్ గ్లోబల్ డెవలప్మెంట్ సిబ్బంది ఎల్లాదాస్, నవీన్ కుమార్, అర్చన, స్వాతి, మోనిక, తదితరులు పాల్గొన్నారు




## హ్యాండ్ బాల్ టోర్నమెంట్ కు కోరా విద్యార్థి

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:**

ఫిబ్రవరి 16 నుండి 19 వరకు హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో జరుగుతున్న ఆల్ ఇండియా ఇంటర్ డిస్టిక్ హ్యాండ్ బాల్ టోర్నమెంట్కు కరీంనగర్ జిల్లా నుండి కోరా స్కూల్ విద్యార్థి చేతన్ రెడ్డి ఎంపికయ్యాడు. పాఠశాల యాజమాన్య చైర్మన్ మహిపాల్ రెడ్డి, డైరెక్టర్లు వరప్రసాద, రామిరెడ్డి ,హరికృష్ణ, సంతోష్ రెడ్డి లు విద్యార్థిని పుష్పగుచ్ఛం మెమెంటో ఇచ్చి



సత్కరించారు. పాఠశాల డైరెక్టర్ సింహాచల హరికృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు చదువులతో పాటు ఆటల్లో కూడా పాల్గొనాలని ఆటల మానసిక ఉల్లాసానికి పెంపొందిస్తారని కోరా జాన్సన్ విద్యార్థులు ప్రతిరోజు ఆటల్లో శిక్షణ తీసుకున్న అభివృద్ధి మా లక్ష్యమన్నారు.వారిని అన్ని విధాలుగా సదుపాయాలు కల్పించడంలో ఎప్పుడూ ముందుంటారు అని విద్యార్థులను అన్ని రంగాల్లో ప్రోత్సహిస్తామని పేర్కొన్నారు. శిక్షణ ఇస్తున్న పీటీ దుర్గరాజు నీ,విద్యార్థులని ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులను డైరెక్టర్ సంతోష్ రెడ్డి అభినందనలు తెలియజేశారు.

# బంగారు పథకం సాధించిన కావ్యను సన్మానం

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:
అంతర్జాతీయ కరాటే పోటీల్లో బంగారు పతకం సాధించిన జమ్మికుంట పట్టణానికి చెందిన విద్యార్థి కావ్యను మంగళవారం జమ్మికుంట సెయింట్ జోసెఫ్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ కరస్పాండెంట్ సునీల్ ఘనంగా సన్మానించారు. హైదరాబాద్ ఎల్బీ నగర్ ఇండోర్ స్టేడియంలో జరిగిన మార్షల్ ఇంటర్నేషనల్ కరాటే ఛాంపియన్ షిప్ పోటీలలో దేశంలోని అన్ని రాష్ట్రాల నుండి సుమారు మూడు వేల మంది కరాటే విద్యార్థులు పాల్గొనగా జన్ను కావ్య అండర్ - 15,17 విభాగాలలో అత్యధిక ప్రతిభను కనబరిచి అంతర్జాతీయ పోటీలలో కటాస్ లో బంగారు పతకం సాధించి ఈ గడ్డకు గొప్ప పేరు తీసుకొచ్చారు. జమ్మికుంట మున్సిపాలిటీ



పరిధిలోని మారుతి నగర్ కు చెందిన జన్ను రమేష్ కుమార్తె జన్ను కావ్య జమ్మికుంటలోని సెయింట్ జోసెఫ్ హైస్కూల్ లో తొమ్మిదవ తరగతి చదువుతూ హుజురాబాద్ కు చెందిన గ్లోబల్ శోటకాన్ కరాటే డూ ఇండియా అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఎస్కే జలీల్ ఆధ్వర్యంలో కొన్ని సంవత్సరాలుగా ప్రత్యేక శిక్షణ పొంది ప్రతి పోటీలలో అత్యంత ప్రతిభను కనబరుస్తూ పతకాలు సాధించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా మంగళవారం సెయింట్ జోసెఫ్ హైస్కూల్లో హైస్కూల్తో కరస్పాండెంట్ సునీల్ కావ్య ను శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపి సన్మానించి అభినందించారు. అంతర్జాతీయ కరాటే పోటీలలో బంగారు పథకం సాధించడమే కాకుండా ఒలంపిక్స్ లో పథకాలు సాధించాలని అన్నారు. అదే విధంగా ఆడపిల్ల అయినా తన కూతురు కావ్యను చదువుతో పాటు క్రీడల్లో, కరాటే రంగాలను ప్రోత్సహించిన తన తండ్రి రమేష్ ను, ప్రత్యేక కరాటే శిక్షణను ఇచ్చిన ఎస్కే జలీల్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధి సమస్యల పై చిత్రపటాల రూపంలో

బోయినిపల్లి, ప్రభాత వార్త:



బోయినిపల్లి మండలం తడగొండ గ్రామంలో సిరిసిల్ల ప్రభుత్వ వ్యవసాయ కళాశాల విద్యార్థులు ఎండి. పర్వీన్, రంగు వర్ష, ఎండి. సల్మాని, మాలోతు తేజస్విని, నవ్య శ్రీ ఆధ్వర్యంలో గ్రామీణ భాగస్వామ్య పరిశీలన అంచన వేశారు. పరిశీలనలో భాగంగా గ్రామంలో తిరిగి వివిధ వనరులను, సమస్యలను, అభివృద్ధి పనులను గమనించి మంగళవారం గ్రామ పంచాయితి ఆవరణలో చిత్రపటాల రూపంలో అభివృద్ధి పనులు, గ్రామంలో కల వనరులు, సమస్యలు గ్రామ రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో రైతులు, గ్రామ తాజా, మాజీ సర్పంచ్ చిందం రమేష్, తాజా, మాజీ ఎంపిటిసి ఉయ్యాల శ్రీనివాస్, కాపు సంఘం అధ్యక్షులు బుర్ర రాజు, రెడ్డి సంఘం అధ్యక్షులు గుడి రవీందర్ రెడ్డి, ఫ్యాక్స్ డైరెక్టర్ గుడి శ్రీనివాస్ రెడ్డి, మాజీ వార్డు సభ్యులు మిల్కూల శ్రీనివాస్, అభ్యుదయ రైతులు అమిదాల లక్ష్మారెడ్డి, ముదాం కమలాకర్, అమిదాల రాజి రెడ్డి, చేపూరి మహేష్, శిలం శ్రీనివాస్ రెడ్డి, గోగురి చంద్రా రెడ్డి, తడగొండ రాజేష్, గుడి లక్ష్మారెడ్డి, సారబుడ్ల నరసింహారెడ్డి, మిరియాల సాకేత్ రెడ్డి తదతరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ

బోయినిపల్లి, ప్రభాత వార్త:



బోయినిపల్లి మండలం కొదురుపాక గ్రామంలోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంను మంగళవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్. రజిత ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను, జాతీయ ఆరోగ్య కార్యక్రమాల రిపోర్టులను పరిశీలించారు. మాత, శిశు ఆరోగ్య కార్యక్రమం, ఎన్‌సిడి(క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్, నోటి క్యాన్సర్, ఊపిరితిత్తుల క్యాన్సర్), రక్తపోటు మధుమేహం, టిబి, లెప్రసి లాంటి కార్యక్రమములను, లక్ష్యాలు సాధించాలని, సాధారణ ప్రసవాలు జరుగునట్లు ప్రోత్సహించి మాతా, శిశు మరణాలు తగ్గించాలని ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారిని డాక్టర్ ప్రియాంక, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## బిజెపి అభ్యర్థి అంజి రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలి



జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:
గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి సిహెచ్ అంజిరెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని జమ్మికుంట మాజీ జెడ్పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యామ్ పట్టభద్రులను కోరారు. జమ్మికుంట మండలంలోని విలాసాగర్ గ్రామంలో కరీంనగర్ గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి సిహెచ్ అంజిరెడ్డి గెలుపు కోసం గ్రాడ్యుయేట్స్ అభ్యర్థులను కలిసి వారి యొక్క విలువైన ఓటును బిజెపి పార్టీ బలపరిచిన అభ్యర్థి అంజిరెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని కోరారు. ఈ సందర్భంగా జమ్మికుంట మాజీ జెడ్పిటిసి సభ్యులు డాక్టర్ శ్రీరామ్ శ్యామ్, బిజెపి జమ్మికుంట మండల శాఖ అధ్యక్షుడు సంపెల్లి సంపత్ రావు పట్టభద్రులను కోరారు. బిజెపి అభ్యర్థి గెలిస్తేనే నిరుద్యోగుల హక్కుల కోసం విధాన పరిషత్ లో ప్రశ్నించే గొంతుకై వారి సమస్యలపై ప్రభుత్వంపై నిలదీసే ఎమ్మెల్సీ గా మారతాడని వాళ్ళు కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రాచపల్లి వెంకటేష్, లింగమూర్తి, మల్లేష్, శ్రీనివాస్, సంపత్, ఆయా గ్రామాల గ్రాడ్యుయేట్స్ పాల్గొన్నారు.

## ఘనంగా పంచముఖ ఆంజనేయస్వామి దేవాలయ 14వ వార్షికోత్సవ వేడుకలు

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:



పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయ 14 వ వార్షికోత్సవ వేడుకలు మంగళవారం ఆలయ అర్చకులు సముద్రాల ప్రసాదాచార్యులు, కిశోరాచార్యుల ఆధ్వర్యంలో హోమం, బలిహారం, పూర్ణాహుతి, స్వామివారికి అభిషేకం నిర్వహించారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఛైర్మన్ పొనగంటి సంపత్ - శ్రీలత దంపతులు హాజరై హోమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేసి స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పిఎసిఎస్ ఛైర్మన్ పొనగంటి సంపత్ పాల్గొని మాట్లాడుతూ... ఆంజనేయ స్వామి ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని స్వామి వారిని వేడుకున్నట్లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చి పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులకు స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేసి అన్నప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట పిఎసిఎస్ ఛైర్మన్ పొనగంటి సంపత్, కమిటి సభ్యులు పైడిపల్లి భీమన్న, వేముల మహేందర్, లక్ష్మణ్, సమ్మయ్య, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## కుల సర్వే రిజిస్ట్రేషన్ కోసం చివరి అవకాశం

కమలాపూర్, ప్రభాత వార్త:
ఫిబ్రవరి 28 లోగా గతంలో కుల గణన సర్వేను కోల్పోయిన వారికి



వారి వివరాలను నమోదు చేయడానికి తెలంగాణ ప్రభుత్వం చివరి అవకాశాన్ని అందించిందని, ప్రణాళిక విభాగం రిజిస్ట్రేషన్ కోసం మూడు ఎంపికలను ప్రణాళిక శాఖ అవకాశాన్ని కల్పించిందని ఎంపిడిఓ బాబు తెలిపారు. ఆయన మాట్లాడుతూ.... వెబ్‌సైట్ నుండి సర్వే దరఖాస్తును డౌన్‌లోడ్ చేసుకోని దాన్ని నింపి యజమాని సంతకం చేసి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఉదయం తొమ్మిది నుంచి సాయంత్రం ఐదు గంటల లోపు సమర్పించవలసి ఉంటుందన్నారు. ఆధార్ కార్డ్, బ్యాంక్ పాస్‌బుక్, పట్టదార్ పాస్‌బుక్ వంటి అవసరమైన పత్రాలతో మండల పరిషత్ కార్యాలయాన్ని సందర్శించి మీ వివరాలను వ్యక్తిగతంగా సమర్పించాలని, మీ మొబైల్ ఫోన్ నుండి 04021111111 కు కాల్ చేసి మీ వివరాలను సేకరించడానికి మీ ఇంటిని సందర్శించమని ఎన్యూమరేటర్లను అభ్యర్థించినచో ఎన్యుమరేటర్లు నేరుగా మీ ఇంటికి వచ్చి వివరాలు సేకరించడం జరుగుతుందని ఒక ప్రకటనలో తెలిపారు.

## ప్రమాద బాధితుడికి రూ. 10 వేల ఆర్థిక సహాయం అందజేత

కమలాపూర్, ప్రభాత వార్త:



లెజిస్లేటివ్ కౌన్సిల్ (ఎమ్మెల్సీ) సభ్యుడు తీన్మార్ మల్లన్న హన్మకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రానికి చెందిన పుల్ల నాగరాజు కు రూ. 10 వేల ఆర్థిక సహాయం అందజేశారు. కమలాపూర్ మండల కేంద్రానికి చెందిన పుల్ల నాగరాజు అనే యువకుడికి ఇటీవల రోడ్డు ప్రమాదంలో కాలు విరగడంతో తీన్మార్ మల్లన్న టీం సోషల్ మీడియా ఇంచార్జి కొలుగూరి ప్రవీణ్ కుమార్ తీన్మార్ మల్లన్న కు సమాచారం ఇచ్చాడు. తర్వాత మల్లన్న, నాగరాజుతో వీడియో కాల్ ద్వారా మాట్లాడి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఆపదలో ఉన్న వారికి తీన్మార్ మల్లన్న ఆపన్న హస్తం అందజేయడం ఎంతో స్పూర్తిదాయకం అని అన్నారు. తనకు ఆర్థిక సహాయం అందజేసిన ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నకు నాగరాజు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రసన్న హరికృష్ణకు మద్దతుగా పట్టణంలో అభిమానుల విస్తృత ప్రచారం

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:



కరీంనగర్ - నిజామాబాద్ - ఆదిలాబాద్ - మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న ప్రసన్న హరికృష్ణను పట్టభద్రులు సంపూర్ణ మద్దతు ప్రకటించి భారీ మెజారిటీతో గెలిపించాలని ఈ సందర్భంగా ఆయన అభిమానులు సూచించారు. ఈ సందర్భంగా విద్యా వ్యాపారాన్ని చేస్తున్న కొందరికి గుణపాఠం చెప్పాలనే లక్ష్యంతో విద్యావేత్త అయిన ప్రసన్న హరికృష్ణ పోటీ చేస్తున్నందుకు తనకు మద్దతు ఇవ్వాలని పేర్కొన్నారు. ఈ ఎన్నికల వార్ వన్ సైడ్ కావాలని, పట్టభద్రులు, మేధావులు, ఉద్యోగులు, నిరుద్యోగ యువత హరికృష్ణకు అండగా నిలిచి ఆయన గెలుపుకు శక్తివంచన లేకుండా కృషి చేయాలని కోరారు. పట్టభద్రుల, నిరుద్యోగుల, ఉద్యోగుల సమస్యల పట్ల ప్రసన్న హరికృష్ణకు పూర్తి అవగాహన ఉందన్నారు. పట్టభద్రులు ఎదురుకుంటున్న సమస్యల పట్ల కలత చెంది 19 సంవత్సరాల ప్రభుత్వ ఉద్యోగ జీవితానికి రాజీనామా చేసి ఈ ఎన్నికల్లో మన ముందుకు వచ్చిన ప్రసన్న హరికృష్ణకు అండగా నిలువాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ఆయన గెలుపుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. పట్టణంలోని క్రీడా మైదానంలో వాకర్స్ ను, డీసీఎంఎస్ కాంప్లెక్స్ పట్టభద్రులను, విద్యానగర్ లో సూపర్ బజార్ అంబేద్కర్ చౌరస్తా తదితర ప్రధాన కూడళ్ల వద్ద ప్రసన్న హరికృష్ణకు మద్దతుగా కరపత్రాలు పంచుతూ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గొడిశాల రమేష్, డివిజన్ ఇంచార్జ్ ఆధ్వర్యంలో ఎర్ర శ్రీధర్, గాదేపాక కుమార్ రాజా, మిడిదొడ్డి విజయ్, అంతడుపుల శ్రీనివాస్ విస్తృత ప్రచారం నిర్వహించారు.

# మొదటి ప్రాధాన్యత ఓటుగా బిజెపి అభ్యర్థులకు వేసి గెలిపించాలి

## బిజెపి రామగుండం ఇన్‌ఛార్జి కందుల సంధ్యారాణి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



ఉపాధ్యాయులు పట్టభద్రులు ఉన్నత విద్యావంతులని సమాజంపై ప్రభావం చూపే ప్రభావశీలులని, పట్టబద్రులు, ఉపాధ్యాయులు సరైన నిర్ణయం తీసుకొని సరైన అభ్యర్థికి మీ విలువైన ఓటుని, మొదటి ప్రాధాన్యత ఓటుగా బిజెపి అభ్యర్థులకు వేసి గెలిపించాలని బిజెపి రామగుండం ఇన్‌ఛార్జి కందుల సంధ్యారాణి కోరారు. ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో భాగంగా బిజెపి అభ్యర్థులను గెలిపించాలని ఎన్టీపీసీ మండల అధ్యక్షులు మిట్టపల్లి సతీష్ ఆధ్వర్యంలో బిజెపి నాయకులు ఇంటింటి ప్రచారం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు ఓటర్లని ప్రత్యక్షంగా కలుసుకుంటూ, బిజెపి అభ్యర్థుల అర్హతలు, నాయకత్వ లక్షణాలు, బిజెపి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ఇంటింటికి వెళ్ళి కరీంనగర్ ఆదిలాబాద్ నిజామాబాద్ మెదక్ పట్టభద్రుల స్థానానికి పోటీ చేస్తున్న బిజెపి అభ్యర్థి చిన్న మైల్ అంజిరెడ్డి, కరీంనగర్ఆదిలాబాద్ మెదక్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానాలకి పోటీ చేస్తు న్న బిజెపి అభ్యర్థి మల్కా కొమురయ్యకి ఓటు వేసి గెలిపించాలని కోరారు. బిజెపి అభ్యర్థులు గెలుపొందితే పట్టభద్రుల ఉపాధ్యాయుల సమస్యలకి పరిష్కారం దొరుకుతుందన్నారు. బిజెపి పార్టీ దేశం కోసం పనిచేస్తుందని, విద్యావంతులకు గొప్ప భవిష్యత్తుని కట్టిపెడుతుందని వివరించారు. బిజెపి అభ్యర్థుల విజయం కోసం ప్రతి ఓటు కీలకమని, ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని ఓటర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గాండ్ల ధర్మపురి, తోట కుమారస్వామి, గుండెబోయిన భూమయ్య, ఈదునూరి శ్రీకాంత్, మిట్టపల్లి రవికుమార్, బుంగ మహేష్, మామిడి వీరేశం తదితరులు పాల్గొన్నారు.

# కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనాలు చెల్లించాలి

## సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘాల జెఏసి నాయకులు

గోదావరిఖని, ప్రభాతవార్త:



సింగరేణిలో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు జిఓ ప్రకారం కనీస వేతనాలు చెల్లించాలని సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘాల జెఏసి నాయకులు డిమాండ్ చేశారు. గోదావరి ఖనిలోని సిఐటియు కార్యాలయంలో జెఏసి సమావేశం మంగళవారం జరిగింది. ఈ సమావేశంలో జెఏసి నాయకులు వేల్పుల కుమారస్వామి, తోకల రమేష్, ఈ.నరేష్ మాట్లాడుతూ రామగుండం రీజియన్ పరిధిలోని ఓసిపిలలో పనిచేస్తున్న అన్ని విభాగాల కాంట్రాక్ట్ కార్మికులు గత 3 రోజులుగా సమ్మె చేస్తున్నారని, ఈ సమ్మెకు పూర్తిస్థాయిలో మద్దతు తెలిపారు. గత కొన్ని సంవత్సరాలుగా కార్మికులకు కనీస వేతనాలు అమలు కావడం లేదన్నారు. ఒక ప్రక్క కార్మికులు సమ్మె చేస్తుంటే మరో ప్రక్క ప్రైవేటు యాజమాన్యాలు పోలీసులను పెట్టి క్యాంపులో ఉన్న ఇతర రాష్ట్రాల కార్మికులతో పనులు చేయించడానికి ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. నిన్నటి నుండి చర్చల పేరుతో అధికార పార్టీ, సింగరేణి యాజమాన్యం కావాలని కాలయాపన చేస్తుందని అన్నారు. రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్, జెబిసిసిఐ సభ్యులు జనక్ ప్రసాద్ స్వయంగా చర్చల్లో ఉన్నారని అన్నారు. రెండవ రోజు చర్చలు కొనసాగుతున్నాయని, చర్చల్లో కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాడానికి ఒప్పందం చేసి కార్మికులకు న్యాయం చేయాలని అన్నారు. లేని పక్షంలో అన్ని కార్మిక సంఘాలను, కార్మికులను కలుపుకుని పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు. ఈ సమావేశంలో నాయకులు నర్వెట్ల నర్సయ్య, రాజేశం పాల్గొన్నారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపు కోసం నాయకులతో సమావేశం

ప్రభాతవార్త ఎలిగేడు:



కాంగ్రెస్ పార్టీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఆల్ ఫోర్స్ నరేందర్ రెడ్డిని గెలిపించుకోవడం కోసం మంగళవారం ఎలిగేడు మండలంలోని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఆయన స్వగృహంలో ఎలిగేడు జూలపల్లి మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులతో సమావేశం ఏర్పాటు చేసి వారికి దిశ నిర్దేశం చేశాడు ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలతో పాటు పట్టభద్రులకు అండగా ఉంటుందని విస్తృత ప్రచారం చేసి ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సామ రాజేశ్వర్ రెడ్డి సింగిల్ విండో మాజీ చైర్మన్ నరహరి సుధాకర్ రెడ్డి యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు దుగ్యాల సంతోష్ రావు వెంకటేష్ గౌడ్ రియాజ్ బూర్ల సత్యం పరుశరాములు గౌడ్ మాజీ సర్పంచ్ వెంకటేశ్వరరావు కొండ తిరుపతి గౌడ్ గోపు లక్ష్మారెడ్డి లకు పాటు జూలపల్లి మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# సింగరేణి పాఠశాలలో ఎడ్యుకేషన్ సొసైటీ సెక్రటరీ తనిఖీ

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:



సెక్టార్ 3 సింగరేణి పాఠశాలను ఎడ్యుకేషన్ సొసైటీ సెక్రటరీ గుండా శ్రీనివాస్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించి పాఠశాలలో 10వ తరగతి విద్యార్థుల యొక్క ప్రత్యేక క్లాసుల నిర్వహణ, అల్పాహార వివరాలు మరియు వాటి నాణ్యత గురించి అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు ఒత్తిడికి గురికాకుండా తగిన సూచనలు సలహాలు ఇవ్వాలని ఎడ్యుకేషన్ సొసైటీ సెక్రటరీ గుండా శ్రీనివాస్ సూచించారు. ఈ సమావేశంలో పాఠశాల కరెస్పాండెంట్, డిజిఎం (పర్సనల్), అధికార ప్రతినిధి ఎస్.అనిల్ కుమార్, పాఠశాల హెడమాస్టర్ సుందర్ రావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఎఐటియుసి మద్దతు

గోదావరిఖని, ప్రభాతవార్త:

సింగరేణి రామగుండం రీజియన్ పరిధిలోని ఓపెన్ కాస్ట్‌లలో ఓబి కాంట్రాక్టు కంపెనీల్లో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికులు గత మూడు రోజులుగా తమ న్యాయమైన డిమాండ్‌ల సాధన కోసం సమ్మె చేస్తున్నారని, వారి సమ్మెకు సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి తరుపున ఆ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు బుర్ర తిరుపతి మద్దతు తెలియజేస్తూ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలనలో భాగంగా కాంట్రాక్ట్ కార్మికులకు హైపవర్ కమిటీ వేతనాలు గాని, 22 జీవో ప్రకారం వేతనాల హామీని నెరవేర్చాలని, కాంట్రాక్ట్ కార్మికుల న్యాయమైన డిమాండ్లను స్థానిక రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్‌సింగ్ చొరవ తీసుకొని కార్మికులకు న్యాయం చేయాలని ఎఐటియుసి పక్షాన కోరారు. లేకపోతే సింగరేణి యాజమాన్యంపై ప్రత్యక్ష పోరాటాలకు ఎఐటియుసి యూనియన్ సిద్ధమవుతుందని ఆయన పేర్కొన్నారు. వారి సమస్యల పరిష్కారం కోసం యాజమాన్యం, ఓబి కాంట్రాక్టు కంపెనీలు చొరవ తీసుకుని సమ్మెకు ముగింపు పలకాలని ఆయన కోరారు.

# పెద్దపల్లి వార్త

## బిజెపి నాయకుల ప్రచారం

గోదావరిఖని, ప్రభాతవార్త:



పట్టభద్రుల, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులు సి.అంజిరెడ్డి, మల్కా కొమురయ్యలను గెలిపించాలని బిజెపి నాయకులు కోరారు. మంగళవారం గోదావరిఖనిలోని సింగరేణి స్టేడియంలో మార్నింగ్ వాకర్స్‌ను, గ్రాడ్యుయేట్ స్టూడెంట్స్‌ను బిజెపి నాయకులు కలిసి ఓట్లు అభ్యర్థించారు. పట్టభద్రుల, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులు గెలిస్తేనే నిరుద్యోగ యువతకు మంచి భవిష్యత్ ఉంటుందని, టీచర్ల సమస్యలు పరిష్కారమవుతాయని అన్నారు. ఈ కార్యక్రమంల బిజెపి మహిళా మోర్చ నాయకురాలు సోమారపు లావణ్య, సీనియర్ నాయకులు మహావాది రామన్న, పెద్దపల్లి రవీందర్, సుల్వ లక్ష్మణ్, దాసరి శ్రీను, కొమ్మల స్వామి, మేకల శివ, మేడి రాజు, అశోక్, రాములు, సతీష్, శ్రవణ్ తదితరులున్నారు.

## ఛలో హైదరాబాద్ మహాధర్నా పోస్టర్ ఆవిష్కరణ

గోదావరిఖని, ప్రభాతవార్త:



ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ, ప్రస్తుతం సిఎం రేవంత్ ప్రజలకు కార్మికులకు ఇచ్చిన 420 వాగ్దానాలను, 6 గ్యారంటీ పథకాలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 20న హైదరాబాద్‌లో నిర్వహించే భారీ ప్రదర్శన, మహా ధర్నాను విజయవంతం చేయాలని ఎన్టీపీసీలో సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో పోస్టర్‌ను మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు చిలుక శంకర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం పేదలందరికీ పక్కా గృహాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని, వైద్య సమస్య పరిష్కరించాలని, కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మహాధర్నాకు భారీ ఎత్తున ప్రజలు, కార్మికులు తరలి వచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు పి.స్వామి, ఆర్.రాయమల్లు, ఓదెమ్మ, కనకమ్మ, కె.పద్మ, ఎ.రజిత, రామలక్ష్మి, ఎస్.లత, బి.ప్రమీల, బి.శ్రీజ తదితరులున్నారు.

## రేపు ఆయుర్వేద వైద్య శిబిరం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:



యైటింక్లయిన్‌కాలనీ సిఇఆర్ క్లబ్‌లో మాతా రిసెర్చ్ ఇన్స్ ట్యూట్ ఆఫ్ ఆయుర్వేద సౌజన్యంతో రేపు ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించ నున్నట్లు డిజిఎం (పర్సనల్), అధికార ప్రతినిధి ఎస్.అనిల్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఆయుర్వేద నిపుణులు డాక్టర్ విశ్వనాథ మహర్షి ఉచిత వైద్య పరీక్షలు చేయనున్నారని తెలిపారు. ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, పరిసర గ్రామాల ప్రజలు ఆయుర్వేద వైద్య శిబిరంను వినియోగించుకోవాలని కోరారు.

# అంజి రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించండి

### బిజెపి జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ

**చొప్పదండి, ప్రభాతవార్త** ,భారతీయ జనతా పార్టీ బలపరిచిన ఉమ్మడి కరీంనగర్ అదిలాబాద్ నిజామాబాద్ మెదక్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి సి.అంజి రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని బిజెపి జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ పట్టబద్రుల్ని కోరారు. ఈ సందర్భంగా మంగళవారం చొప్పదండి పట్టణంలో అధ్యక్షుడు చిల్ల శ్రావణ్ ఆధ్వర్యంలో పలు వార్డ్ లలో బిజెపి నాయకులు ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. గతంలో గెలిచిన టిఆర్ఎస్, కాంగ్రెస్ ఎమ్మెల్సీలు నిరుద్యోగుల పక్షాన కానీ వారి సమస్యల్ని శాసనమండలిలో ఏనాడు ప్రస్తావించలేదని, తెరాసకు అభ్యర్థులు కరువయ్యారని, అధికార పార్టీకి గ్రాడ్యుయేట్ అభ్యర్థి తప్ప టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి లేరని, అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని, గ్రూప్1 ఉద్యోగుల కోసం పోరాటం చేసి జైలుకు వెళ్లిన చరిత్ర బిజెపి కార్యకర్తలదే అని, 317జీవోను రద్దు చేయాలని ఉపాధ్యాయుల కోసం పోరాటం చేసి జైలుకు వెళ్లిన చరిత్ర కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి



సంజయ్ గారిదే అని నిరుద్యోగుల పక్షాన ఎన్నో పోరాటాలు చేసిన బీజేపీని ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిపించి కాంగ్రెస్ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గుండేటి శివశంకర్, జిట్ట కుమార్, తాడూరి రామకృష్ణ, అనుమండ్ల కోటేష్, అర్థవెల్లి శ్రీనివాస్, స్వర్గం కళ్యాణ్, గంగు సంపత్, జాగిరి రాజేందర్, దూస రాజు తదితరులు ఉన్నారు.

# రవీందర్ రెడ్డి కి ఘన సన్మానం

చొప్పదండి ప్రభాతవార్త,



మండల పరిధిలోని గుమ్లాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి రవీందర్ రెడ్డి నీ ఘనంగా సన్మానించారు ఈ మేరకు మండల పరిధిలోని రాగంపేట్ జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల ఆవరణలో గణిత కాంప్లెక్స్ విరామ సమయంలో తెలంగాణ గణిత పోరం చొప్పదండి, కరీంనగర్ రూరల్ మండల శాఖల ఆధ్వర్యంలో శిక్షణకు కోర్స్ డైరెక్టర్ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల గుమ్లాపూర్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు వి.రవీందర్ రెడ్డి వచ్చే నెలలో పదవి విరమణ అవుతున్నందున వారికి గణిత ఉపాధ్యా యులు, చొప్పదండి మండల నోడల్ అధికారి పి.మోహన్ చొప్పదండి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జంగం.శ్రీనివాస్ సమక్షంలో పూల బొకే అందించి, శాలువా కప్పి చిరు సత్కారం చేశారు. రవీందర్ రెడ్డి గణిత ఉపాధ్యాయునిగా సేవలందించినందుకు తెలంగాణ గణితపోరం చొప్పదండి , కరీంనగర్ రూరల్ మండల శాఖల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు కానిగంటి రాజమోళి యస్.సురేందర్ , ఏం.రాజన్న నాగభూషణం, జిల్లా కౌన్సిలర్స్: డి.గంగేశం, ఆర్. రవీందర్ , జి. గంగాధర్, సమత, ప్రభాకర్ ,రిసోర్స్ పర్సన్ సంజీవ చారి , గణిత ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కందుల కొనుగోలు కేంద్రం ప్రారంభం



చొప్పదండి ప్రభాతవార్త,

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ మార్క్ ఫెడ్ సౌజన్యంతో చొప్పదండి వ్యవసాయ మార్కెట్ కమిటీ లో కందుల కొనుగోలు కేంద్రం ను మంగళవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా మార్కెట్ కార్యదర్శి రాజేశ్వరి, సింగిల్ విండోసొసైటీ కార్యద్శి కళ్లెం తిరుపతి రెడ్డి మాట్లాడుతూ నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా కందులను శుభ్రం చేసి మార్కెట్ యార్డుకు తీసుకువచ్చి ప్రభుత్వం కల్పించే మద్దతు ధర 7550/ఉండాలని రైతులకు సూచించారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కార్యదర్శి శ్రవణ్ కుమార్, మార్కెఫెడ్ సిబ్బంది సాయిరాం, మార్కెట్ సిబ్బంది తిరుపతి, గంగబాబు, రంగస్వామి, సొసైటీ సిబ్బంది శంబయ్య రమణారెడ్డి రైతులు పాల్గొన్నారు

# దేవాలయ నిర్మాణానికి విరాళం

గంగాధర.. ప్రభాతవార్త



గంగాధర మండలంలోని నాగిరెడ్డిపూర్ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ సీతారామ చంద్రస్వామి, మరియు. శ్రీ నాగ లింగేశ్వర స్వామి దేవాలయ నిర్మాణానికి రూ.25,000/ రూపాయలు నగదు, రెండు ఆలయాలకు గర్భగుడులకు ప్రధాన ద్వారాలను విరాళంగా ఇచ్చిన చొప్పదండి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వొడ్నాల యగ్నేష్ .. ఆలయ కమిటీ సభ్యులకు నగదును అందజేయడం జరిగింది.

# కళ్యాణ మండప నిర్మాణానికి ఎమ్మెల్యే కు వినతి



**మల్యాల, ప్రభాతవార్త** మల్లీ అలా మండలం పోతారం గ్రామానికి చెందిన వాల్మీకి ( బోయ) సంఘం ఆధ్వర్యంలో పలువురు మంగళవారం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ను కలిసి గ్రామంలో వాల్మీకి కళ్యాణ మండపం నిర్మాణం నిధులు మంజూరు చేయాలని వినతి పత్రం అందజేశారు,ఈ కార్య క్రమంలో పోతారంగ్రామశాఖ కాంగ్రెస్ అధ్యక్షులు కంటే అరుణ్ కుమార్, వాల్మీకి సంఘం అధ్యక్షులు కోరే గంగారెడ్డి, మాజీ ఉప సర్పంచ్ ముస్కే శ్రీనివాస్, ఉపాధ్యక్షులు భోగ రెడ్డి, యూత్ అధ్యక్షులు గంగారెడ్డి ప్రధాన కార్య దర్శి అశోక్‌తో పాటుపలువురు వాల్మీకిసంఘంప్రతినిధులు పాల్గొన్నారు

# విద్య ద్వారానే దేశ అభివృద్ధి సాధ్యం

మల్యాల, ప్రభాతవార్త

విద్య ద్వారానే దేశం అభివృద్ధి చెందుతుందని మల్యాల ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మోతె శివరామకృష్ణ అన్నారు.. మంగళవారం కళాశాలలో చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 15 మంది బాలికలకు ఒక్కొక్కరికి ఎనిమిది వేల రూపాయల చొప్పు న మంజూరైన స్కాలర్షిప్లను మలబార్ సిబ్బంది తో కలిసి అందచేశారు.. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రోత్సాహం అందించిన మలబార్ యాజమాన్యాన్ని అభినందించారు.. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, మలబార్ సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు..




# చొప్పదండి వార్త



# కళాశాలలో అడ్మిషన్లకై అధ్యాపకుల ప్రచారం

మల్యాల, ప్రభాతవార్త

రానున్న విద్యా సంవత్సరానికి గాను నూతన విద్యార్థి అడ్మిషన్లు సేక రించినందుకు మంగళవారం మల్యాల లో ఎస్ ఆర్ ఆర్ కళాశాల కరీంనగర్ అధ్యాపకులు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల, మోడల్ కస్తూర్బా కళాశాలలు రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలను సందర్శించి తమ కళాశాలలో ఉన్న వసతులు అధ్యాప బృందం యొక్క సమర్థత మొదలైన అంశాలను గురించి ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా నూక పల్లి మోడల్ జూనియర్ కళాశాల, మల్యాలలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, తాటిపల్లి రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల, పెగడపల్లి కస్తూర్బా గాంధీ బాలికల జూనియర్ కళాశాల పెగడపల్లి మోడల్ జూనియర్ కళాశాల విద్యార్థులను సందర్శించారు. ఆయా కళాశాలల అధ్యాపకులతో చర్చించి 202526 సంవత్సరానికి గాను ఎస్ ఆర్ ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్ మరియు సైన్స్ కళాశాలలో విద్యార్థులను చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ డి ప్రకాష్ , కట్టా వేణు, డాక్టర్ పడాల తిరుపతి, పన్నాటి శ్రీనివాస్, మల్యాల కాలేజీ ప్రిన్సపాల్ శివరామ కృష్ణా,అధ్యాపకులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే సత్యం



**మల్యాల, ప్రభాతవార్త** మల్యాల మండలం నూక పల్లి గ్రామానికి చెందిన 8 నెలల గర్భవతి చెవుల మద్ది స్రవంతి తన గర్భంలోని బిడ్డతో సహా ప్రాణాలు పోగొట్టుకోవడం గ్రామంలో విషాదం నెలకొంది, విషయం తెలుసు కున్న చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మంగళవారం నూకపెల్లి గ్రామా నికి చేరుకొని,సంఘటనకు సంబంధించిన వివరాలు తెలుసుకొని వారి కుటుంబ సభ్యులను ఓదార్చి అంతిమయాత్రలో పాల్గొన్నారు, ఈ సంద ర్భంగా తన ప్రాగడ సంతాపం తెలియజేస్తూ దహన సంస్కరణ నిమిత్తం 10వేల ఆర్థిక సహాయాన్ని కూడా వారి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే అందిం చారు, కార్యక్రమంలో మండలంలోని కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# గ్రాడ్యుయేట్ టీచర్స్ ఎమ్మెల్సీ మేనిఫెస్టో పోస్టర్ విడుదల



**మల్యాల, ప్రభాతవార్త** మల్యాల మండలంలో బిజెపి అధ్యక్షులు గాజుల మల్లేశం ఆధ్వర్యంలో మంగళవారం బిజెపి కి చెందిన పట్టభద్రులు, టీచర్స్ ఎమ్మెల్సీకి చెందిన మేనిఫెస్టో పోస్టర్ ను విడుదల చేశారు, అనంతరం పార్టీ శ్రేణులతో కలిసి ఓటర్ల ను కలిసి బిజెపి అభ్యర్థులను గెలిపించేందుకుగాను మొదటి ప్రాధాన్యత గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ప్రచార నిర్వ హించారు, నిరుద్యోగులు ప్రజా సమస్యలపై పోరాడి ప్రశ్నించే పెద్దల సభలో ఉండాలంటే బిజెపి అభ్యర్థులను గెలిపించాలని కోరారు, కార్యక్రమంలో జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు బింగి వేణు, నాయకులు బొబ్బిలి వెంకటస్వామి ,బోట్ల ప్రసాద్, సంఘని రవి ,గౌతమ్, సంతోష్, మహేష్, రవి, రాములు, శ్రీకాంత్ రెడ్డి, శ్రీధర్ గౌడ్ ,వినోద్ ,అనిల్ గంగాధర్ ,హరీష్ పాల్గొన్నారు,

## నిషేధిత గుడుంబా విక్రయిస్తే చట్టపరంగా చర్యలు

### - మంథని ఎక్సైజ్ ఎస్ఐ సాయి కుమార్



ముత్తారం, ప్రభాతవార్త.

ప్రభుత్వం నిషేధించిన గుడుంబాను ఎవరైనా విక్రయిస్తే చట్టపరంగా చర్యలు తప్పవని మంథని ఎక్సైజ్ ఎస్ఐ సాయి కుమార్ హెచ్చరించారు. మంథని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ ఎస్ఐ సాయి కుమార్ ఆధ్వర్యంలో గుడుంబా తయారీ, అమ్మకాలు, రవాణాపై ముత్తారం మండలంలో మంగళవారం ఎక్సైజ్ సిబ్బంది తనిఖీలు చేపట్టారు. ముత్తారం మండల కేంద్రంతోపాటు లక్కారం, కాశిపేట, సర్వారం, పోతారం, పారుపల్లి గ్రామాల్లోని పలువురు అనుమానితుల ఇండ్లలో ఈ తనిఖీలు నిర్వహించారు. లక్కారంలో ఓ మహిళ గుడుంబా అమ్మకాలు జరుపుతుండగా పట్టుకొని కేసు నమోదు చేసి, 4 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకున్నారు. అదేవిధంగా గతంలో తాడిచర్ల నుంచి ముత్తారంకు గుడుంబా రవాణా చేస్తూ పట్టుబడ్డ అజ్మీర మాలతి, అజ్మీర నాయుడు అనే ఇద్దరు వ్యక్తులను ముత్తారం తహశీల్దార్ ముందు లక్ష రూపాయల వ్యక్తిగత పూచికత్తుపై బైండోవర్ చేశారు. నిషేధిత గుడుంబాపై ఎలాంటి సమాచారం ఉన్న 8712658820 నెంబర్‌కు తెలియజేయాలని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ఈ తనిఖీల్లో సిబ్బంది రాజ్‌కుమార్, శ్రీనివాస్, శ్యాం, రవి పాల్గొన్నారు.

## కేంద్ర బడ్జెట్‌కు వ్యతిరేకంగా ఉపాధి హామీ మహిళల నిరసన



కొనరావుపేట, ప్రభాతవార్త.

కేంద్ర బడ్జెట్‌కు వ్యతిరేకంగా కొనరావుపేట మండలం నిమ్మపల్లి గ్రామంలో గ్రామీణ ఉపాధి హామీ మహిళలు గురువారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు జవ్వాజి విమలక్క మాట్లాడుతూ ఉపాధి హామీ కింద గతంలో చేపట్టిన పనులకు ఇప్పటి వరకు కూలీ డబ్బులు రాలేదని, ఇప్పుడు పనులు లేక కుటుంబాలను పోషించుకోలేక దుర్భర పరిస్థితి అనుభవిస్తున్నారని అన్నారు. నిత్యవసర ధరలు ఆకాశాన్ని అంటున్నాయని, కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో తెలంగాణను విస్మరించిందని, రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధరలను చట్టబద్ధం చేసే ఎంఎస్‌పి చట్టం ఇచ్చేది లేదని, అందుకు అవసరమైన నిధులు కేటాయించబోమని 1న పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టిన కేంద్ర బడ్జెట్ స్పష్టం చేసిందని అన్నారు. రైతన్నలను మార్కెట్ శక్తుల దోపిడీకి వదిలేసిందని, ఎరువుల సబ్సిడీలో కోత పెట్టిందని, ధరల పెరుగుదలకు కారణమైందని అన్నారు. ఈ కార్యక్రమంలో మ్యాదరి దేవేంద్ర, తూముల దేవలక్ష్మి, లక్ష్మి, విజయ, లావణ్య, సౌందర్య తదితరులున్నారు.

## పరామర్శ

మద్దిరాల /ఫిబ్రవరి 18: ప్రభాతవార్త:

మండల పరిధిలోని గుమ్మడవెల్లి గ్రామానికి చెందిన మాజీ వార్డ్ నెంబర్ బిఆర్ఎస్ నాయకురాలు జలగం అంజమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించడంతో తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు గాదరి కిషోర్ కుమార్ మంగళవారం నాడు వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శి 10వేల రూపాయల ఆర్థిక సాయం చేసినారు. వారి వెంట బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ఎస్ ఏ రజాక్, విష్ణువర్ధన్ రెడ్డి యాకయ్య తదితరులు పాల్గొన్నారు

## తహశీల్దార్‌కు రజక సంక్షేమ సంఘం వినతి

కొనరావుపేట, ప్రభాతవార్త.



కొనరావుపేట తహశీల్దార్‌కు మండల శివలింగ రజక సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం వినతి పత్రాన్ని అందజేశారు. మండలంలోని కొండ గుట్ట బోరు పక్కన గత 25 సంవత్సరాల క్రితం దోబీఘాట్ నిర్మాణం జరిగిందని, దోభీఘాట్‌ను ఆనుకొని గుట్ట బోరు మీద 3 ఎకరాల విస్తీర్ణంలో బట్టలు ఆరవేసుకోవడానికి స్థలం ఉపయోగించుకుంటున్నామని తెలిపారు. ఇప్పుడు కొంత మంది సాగుభూమి కోసం కొందరు కబ్జా చేస్తున్నారని, ఆ భూమిని రజక సంఘం వృత్తి కొరకు కేటాయించాలని ఈ వినతి ద్వారా కోరారు. వినతి అందించిన వారిలో కరుణాకర్, పర్శ రాములు, అంజయ్య, రాజయ్య, సత్తయ్య తదితరులున్నారు.

## బ్రహ్మోత్సవాలకు ముస్తాబైన మూడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి

నేడు స్వామి వారి కళ్యాణం

చందుర్తి, ఫిబ్రవరి 18: ప్రభాతవార్త:



చందుర్తి మండలం మూడపల్లి గ్రామంలో వెలిసిన శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం బ్రహ్మో త్స వాలకు ముస్తాబైంది, దేవస్థా నంలో బుధవారం నిర్వహించనున్న స్వామి వారి కల్యాణోత్సవానికి ఏర్పాట్లు పూర్తి చేశారు. మాఘశుద్ధ బహుళ షష్టిని పురస్కరించుకొని ఆలయ ప్రాంగణంలో బుధవారం ఉదయం 11 గంటలకు స్వామివారి కళ్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు సర్వం సిద్ధం చేశారు. ఆలయ కమిటీ శాశ్వత చైర్మన్ జోగినపల్లి పృధ్వీధర్ రావు పర్యవేక్షణలో కళ్యాణ వేడుక పనులు చురుగ్గా సాగుతున్నాయి, కళ్యాణ మహోత్సవానికి పరిసరాల ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలి రానున్న నేపథ్యంలో ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాట్లు పూర్తి చేశారు. ఆలయ ప్రాంగణాన్ని విద్యుత్ దీపాలతో ముస్తాబు చేశారు. స్వామివారి కల్యాణ సందర్భంగా భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు, కళ్యాణ వేడుకలకు పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి స్వామివారి కృపకు పాత్రులు కావాలన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అట వస్తువులు పంపిణీ

తిరుమలగిరి ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:




తిరుమలగిరి మండలంలోని బండ్లపల్లి గ్రామంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బండ్ల పల్లి ప్రాథమిక పాఠశాలలో రేవూరి రమణారెడ్డి సహకారంతో స్పోర్ట్స్ కిట్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ అధ్యక్షుడు సోమేశ్, సెక్రటరీ గణేష్ ట్రెజరర్ డాక్టర్ రమేష్ ,మరియు లయన్ బుక్క శ్రీనివాస్ , సత్యనారాయణ పాల్గొన్నారు.

## బద్ది పోచమ్మకు బోనమెత్తిన భక్తులు

వేములవాడ, ప్రభాతవార్త.



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి అనుబంధ ఆలయమైన శ్రీ బద్ది పోచమ్మ ఆలయానికి మంగళవారం భక్తులు పోటెత్తారు. అమ్మవారికి బోనాలు సమర్పించేందుకు క్యూలైన్లలో బోనాలు నెత్తిన పెట్టుకొని భక్తులు బారులు తీరారు. నైవేద్యం వండుకొని బోనం నెత్తిన పెట్టుకొని ఆట పాటలతో అమ్మవారి ఆలయానికి చేరుకొని భక్తులు బోనాలు సమర్పించుకున్నారు. బద్ది పోచమ్మకు భక్తులు ఒడి బియ్యం, కల్లు శాఖ పెట్టి మొక్కులను తీర్చుకున్నారు. బద్ది పోచమ్మ ఆలయంలో భక్తుల రద్దీ నేపథ్యంలో క్యూలైన్‌లను ఈవో పర్యవేక్షించారు. భక్తుల రద్దీతో బద్ది పోచమ్మ ఆలయ ప్రాంగణాలు కిక్కిరిసిపోయాయి. అమ్మవారి దర్శనానికి 4గంటల సమయం పట్టింది.

## ప్రణాళికతో పటిష్టమైన భద్రత

### - వేములవాడ పట్టణ సిఐ వీర ప్రసాద్

వేములవాడ, ప్రభాతవార్త.



ఈ నెల 26న వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో జరుగనున్న మహాశివరాత్రి జాతర ఉత్సవాల నేపథ్యంలో ప్రణాళికతో పటిష్టమైన భద్రత ఏర్పాట్లు చేస్తున్నట్లు వేములవాడ పట్టణ సిఐ వీర ప్రసాద్ తెలిపారు. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం, పరిసర ప్రాంతాలను మంగళవారం ఆలయ ఈఈ రాజేష్‌తో కలిసి పరిశీలించారు. మెయిన్ టెంపుల్, లడ్డూ కౌంటర్, ఉచిత టిఫిన్, ఉచిత అన్నదానం, పార్కింగ్, క్యూలైన్స్, కోడె క్యూలైన్స్, కల్యాణ కట్టతోపాటు ఆలయంతోపాటు పరిసర ప్రాంతాలను వారు ఈ సందర్భంగా పరిశీలించారు. శివరాత్రికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రతపరంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. వారి వెంట డిఈ మైపాల్ రెడ్డి, ఏఈ రాంకిషన్ రావు, ఆలయ అధికారులు, పోలీసు సిబ్బంది ఉన్నారు.

## అన్న ప్రసన్న కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గాధరి కిషోర్ కుమార్

మద్దిరాల /ఫిబ్రవరి 18: ప్రభాత వార్త:



మండల పరిధిలోని తూర్పు తండ ఆవాస ప్రాంతమైన పిర్యానాయక్ తండా గ్రామ మాజీ సర్పంచ్ భూక్య లక్ష్మి వీరన్న దంపతుల కుమారుడు నేహాంత్ రామ్ అన్న ప్రసన్న మహోత్సవంలో తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ఎస్ ఏ రజాక్, మాజీ వైస్ ఎంపీపీ బెజ్జంకి శ్రీరామ్ రెడ్డి, కుందూరు విష్ణువర్ధన్ రెడ్డి, జిలకర చంద్రమోళి, లౌడ్య వెంకన్న, తదితరులు పాల్గొన్నారు

# వికసిత భారత్ లక్ష్యాలను చేరుకోవడంలో మైనింగ్ రంగం కీలక పాత్ర

## సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్

రామగిరి ప్రభాతవార్త:



దేశాన్ని 2047 నాటికి అగ్రదేశంగా తీర్చిదిద్దేందుకు రూపొందించుకున్న వికసిత్ లక్ష్యాలను చేరుకోవడంలో మైనింగ్ రంగం పాత్ర అత్యంత కీలకమని,ముఖ్యంగా క్రిటికల్ మినరల్స్ రంగంలో గణనీయమైన పురోగతి సాధించాల్సిన అవసరం ఉందని సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి,ఉప ముఖ్యమంత్రి ప్రోత్సాహంతో క్రిటికల్ మినరల్స్ అన్వేషణలో ఉన్న అవకాశాలపై సింగరేణి ఆధ్వర్యంలో అధ్య యనానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం కూడా మైనింగ్ రంగంలో సంస్కరణలు తీసుకురావడం,బడ్జెట్లో ప్రత్యేక నిధులను కేటాయించడం ద్వారా ఈ రంగంపై దృష్టిసారిస్తోందన్నారు. ఇప్పటి వరకు ప్రభుత్వ రంగ సంస్థల ఆధ్వర్యంలో బొగ్గు , ఇనుము తదితర ఖనిజాన్వేషణ పెద్ద ఎత్తున సాగుతోందని,రానున్న రోజుల్లో క్రిటికల్ మినరల్స్ కు ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. మైనింగ్ ఇంజినీర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా హైదరాబాద్ ఛాప్టర్ ఆధ్వర్యంలో ఖనిజ అన్వేషణ ఆత్మనిర్భర్ వికసిత భారత్ – 2047 వైపు ముందడుగు అన్న అంశంపై హైదరాబాద్ లో రెండు రోజుల పాటు నిర్వహించిన జాతీయ స్థాయి సదస్సు ముగింపు సమావేశంలో ఆయన మాట్లాడారు. లిథియం, కోబాల్ట్, నికెల్ తదితర అరుదైన ఖనిజాల అన్వేషణ చేపట్టడం ద్వారా భవిష్యత్ టెక్నాలజీ అభివృద్ధికి దోహదపడిన వాళ్లం అవుతామన్నారు. ముఖ్యంగా మన దేశాన్ని 2070 నాటికి నెట్ జీరో గా మార్చాలన్న లక్ష్యాన్ని చేరుకోవడానికి ఈ అరుదైన ఖనిజాల అన్వేషణ ప్రస్తుతం అత్యవసరమన్నారు. వీటి కోసం పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తూ అనుమతుల జారీని వేగవంతం చేయడం ద్వారా ముందడుగు వేయొచ్చన్నారు. అదే సమయంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఆటోమేషన్ లాంటి అత్యాధునిక సాంకేతికతలను మైనింగ్లో విస్తృతంగా ఉపయోగించుకోవాలన్నారు. అక్రమ మైనింగ్ను నిరోధించడం ద్వారా దేశ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి దోహదపడవచ్చన్నారు. ఈ సదస్సులో ఎన్ ఎం డీ సీ డైరెక్టర్(కమర్షియల్) వి.సురేశ్, డైరెక్టర్ (టెక్నికల్) , ఎంఈఏఐ హైదరాబాద్ ఛాప్టర్ ఛైర్మన్ వినయ్ కుమార్, చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ బి.విశ్వనాథ్, సలహాదారు ఎ.కె.శుక్లా, విశ్రాంత డైరెక్టర్ సత్పతి, ఎన్ ఎల్ సీ విశ్రాంత సీఎండీ సురేంద్ర మోహన్ మాట్లాడారు. సింగరేణి జీఎం(కో ఆర్డినేషన్) ఎస్డి.ఎం.సుభానీ, ఎంఈఏఐ సభ్యులు, మైనింగ్ రంగ నిపుణులు పాల్గొన్నారు.

## సాయి ప్రగతి లో ఉచిత వైద్య శిబిరం

రామగిరి ప్రభాతవార్త:




రామగిరి మండలం బేగంపేట గ్రామంలోని సాయి ప్రగతి విద్యానికేతన్ లో కరస్పాండెంట్ చందుపట్ల తిరుపతి రెడ్డి, ప్రధానోపాధ్యాయులు బర్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో శ్రీకాంత్ డెంటల్ హాస్పిటల్ గోదావరి ఖని వారిచే ఉచిత డెంటల్ వైద్య శిబిరాన్ని డాక్టర్ సిరి చందన ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు.ఈ శిబిరం ద్వారా సుమారు 150 మంది విద్యార్థులు మరియు 50 మంది వారి తల్లిదండ్రులు ఈ సేవలను వినియోగించుకున్నారు.ఈ కార్యక్రమం లో విద్యార్థిని విద్యార్థులకు నోటి ఆరోగ్యం, సంపూర్ణ ఆరోగ్యం కు రక్ష అని తెలిపారు. దంత సమస్యలు రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు తెలిపి, ప్రతి ఒక్కరూ రోజుకు రెండు సార్లు బ్రష్ చేయాలని సూచించారు.అలాగే ప్రతి ఆరు నెలల కొకసారి దంత వైద్యున్ని కలవాలని సూచించారు. దంత సంభందిత వ్యాధులతో బాధపడుతున్న పిల్లలకు ఉచితంగా టూత్ పేస్ట్ మరియు మందులు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ అనిల్ కుమార్ రెడ్డి, రంజిత్ రెడ్డి, ఇంచార్జీ ప్రశాంతి మరియు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో ట్రేడ్ కార్పోరేషన్ చైర్మన్ ఐత ప్రకాశ్ రెడ్డి

మంథని ప్రభాతవార్త:



పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం పట్టణంలో నియోజక వర్గ ఎమ్మెల్సీ ఎన్నికల కోఆర్డినేటర్ రాష్ట్ర ట్రేడ్ కార్పొరేషన్ ఐత ప్రకాష్ రెడ్డి కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డి కోసం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఐటీ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు మంథని మండలంలోని మేరీ మీడియాట్రిక్స్ హైస్కూల్ అలోక్ పబ్లిక్ హై స్కూల్ ఎమ్మెల్సీ పట్టభద్రులను కలిసి నిరుద్యోగులకు విద్యా ర్థులకు కాంగ్రెస్ పార్టీతోనే తగిన న్యాయం జరుగుతుందని పట్టభద్రుల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ఆయిలి ప్రసాద్, శశి భూషణ్ కాచే, జిల్లా ప్రధాన కార్యదర్శి నరసింగరావు, జిల్లా కార్యదర్శి కుడుదుల వెంకన్న, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అజీమ్ ఖాన్, సోషల్ మీడియా ఇన్చార్జ్ ఆరెల్లి కిరణ్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఉద్యమకారులకు న్యాయం చేయాలి

### -మంథని మండల ఉద్యమకారులు

మంథనిరూరల్ప్రభాతవార్త:



ఉద్యమకారులకు న్యాయం చేయాలని మంథని మండల ఉద్యమకారులు కోరారు ఎన్నికల సమయంలో ఉద్యమకారులకు అన్ని విధాల సహాయ సహకారాలు అందించి న్యాయం చేస్తానని చెప్పిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట నిలుపుకోవాలని మంథని మండల తెలంగాణ ఉద్యమకారుల సంఘం నాయకులు మంథని మండల అధ్యక్షుడు కాసిపేట సాంబయ్య, ఉద్యమకారుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మంథని విజయకుమార్, పెద్దపెల్లి జిల్లా అధ్యక్షుడు గుర్రం దేవేందర్, మండల ప్రధాన కార్యదర్శి జాడి జంపయ్య, సీనియర్ నాయకులు మిరియాల రామ్ రెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జ్ గోగుల రాజిరెడ్డి, మహిళా మండలి అధ్యక్షురాలు మబ్బు ఒడమ్మ, ముత్తారం మండల అధ్యక్షుడు బండారి సుధాకర్, ప్రధాన కార్యదర్శి మల్యాల శంకర్, తోకల మల్లేష్, మంథని సంపత్, ముస్కే శ్వరమ్మ, బర్ల నరేష్ ఒక ప్రకటనలో కోరారు. 2023 డిసెంబర్ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి అనేక సభల్లో తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలంఇండ్లు నిర్మించుకునేందుకు 10, లక్షల రూపాయలు, ఫ్రీ బస్సు పాసు, రైల్వే పాసు 25 వేల రూపాయల పెన్షన్ ఇస్తానని హామీ ఇచ్చారని వాటిని వెంటనే అమలు చేసి తెలంగాణ ఉద్యమకారులకు అందించాలని వారు డిమాండ్ చేశారు. తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులపై చిన్నచూపు చూస్తే నియోజకవర్గం స్థాయిలో పోరాటాలు చేస్తామని వారు పేర్కొన్నారు. ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని మంథని నుండి పోస్ట్ కార్డు ద్వారా ముఖ్యమంత్రి కి పంపినట్లు వారు పేర్కొన్నారు.

## జీఎంతో ఎడ్యుకేషనల్ సొసైటీ సెక్రటరీ సమావేశం

యైటింక్లయిన్కాలనీ, ప్రభాతవార్త:



సింగరేణి ఆర్జీ 2 జీఎం బి.వెంకటయ్యతో జీఎం ఛాంబర్ ఎడ్యుకేషనల్ సొసైటీ సెక్రటరీ గుండా శ్రీనివాస్ మంగళవారం సమావేశం నిర్వహించారు. సెక్టార్ 3 సింగరేణి పాఠశాలలో ఏర్పాటు చేయనున్న సిబిఎస్ఇ విద్యకు సంబంధించిన పనుల పురోగతి, పాఠశాల భవనం యొక్క పనులను పురోభివృద్ధిపై చర్చించారు. పాఠశాల భవనం పనులు, సిబిఎస్ఇ విద్యకు సంబంధించిన అనుమతులు త్వరితగతిన పూర్తి చేయాలని జీఎం తెలిపారు. ఈ సందర్భంగా జీఎం బి.వెంకటయ్యను ఎడ్యుకేషన్ సెక్రటరీ శ్రీనివాస్ శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్, డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి ఎస్.అనిల్ కుమార్ తదితరులున్నారు.

మంథని వార్త



## ఆధైర్య పడొద్దు అండగా నేనుంటా

### ఇనుములను పరామర్శించిన మంత్రి శ్రీధర్ బాబు

మంథని ప్రభాతవార్త:



తన జీవితంలో అండగా ఉన్న తండ్రిని అకస్మాత్తుగా కోల్పో వడంతో కన్నీటి పర్యంతమైన మంథని మాజీ ఉపసర్పంచ్ ఇనుముల సతీష్ ను సోమవారం రాత్రి రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్ బాబు పరామర్శించారు. పట్ట ణంలో 7వ వార్డులో నివాసం ఉం టున్న ఇనుముల సతీష్ నివా సానికి వెళ్ళిన మంత్రి శ్రీధర్ బాబు గత ఆరు రోజుల క్రితం మృతి చెందిన రిటైర్డ్ ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ ఇనుముల శంకరయ్య చిత్రపటానికి పూలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం సతీష్ కుటుంబ సభ్యు లను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపి మృతికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ తండ్రి కోల్పోయిన దుఃఖంలో ఉండే కుటుంబ పరిస్థితి తమకు తెలుసునని ఇలాంటి సమయంలోనే ధైర్యంగా ఉండాలని ఆయన అన్నారు. కష్ట సమయంలో అండగా తాను ఉంటానని ధైర్యంగా ఉండాలని ఆయన సతీష్ ని ఓదార్చారు. ఆయన వెంట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అయిలి ప్రసాద్, కాంగ్రెస్ నాయకులు ఉప్పట్ల శ్రీనివాస్, ఆకుల కిరణ్, పోలి శివ, పురుషోత్తం రెడ్డి తదితరులు పాల్గొన్నారు .

## సకాలంలో ఇంటి పనులు చెల్లించి సహకరించండి

### మున్సిపల్ కమిషనర్ మనోహర్

మంథని ప్రభాతవార్త:



మంథని పట్టణ ప్రజలు వ్యాపారస్తులు సకాలంలో ఇంటి పనులతో పాటు ట్రేడ్ లైసెన్సును రేనివల్ చేసుకోవాలని మంత్రి మున్సిపల్ కమిషనర్ మనోహర్ కోరారు. మార్చి నెల 20 నుండి 30 వరకు ఇంటి పన్ను చెల్లించడంతోపాటు వ్యాపార స్తులు తమ ట్రేడ్ లైసెన్సును తిరిగి పునరుద్ధరిం చుకోవాలని ఆయన కోరారు. లేనిపక్షంలో మొదటి మూడు నెలలు ఏప్రిల్ నుండి జూన్ 30 వరకు 25 శాతం అపరాధ రుసుము తర్వాత జూలై నుండి ప్రతి సంవత్సరం 50 అపరాధ రుసుము విధించబడుతుందని అని తెలిపారు. పట్టణంలోని వ్యాపారస్తులు సకాలంలో తమ ట్రేడ్ లైసెన్స్ లను పునరుద్ధరించు కోవాలని అదేవిధంగా పట్టణ ప్రజలు సకాలంలో ఇంటి పన్నులు చెల్లించాలని ఆయన కోరారు.

## శివలింగ పునఃప్రతిష్టాపనోత్సవాలు

మంథనిరూరల్ ప్రభాతవార్త:



మంథని మున్సిపల్ పరిధిలోని పోచమ్మవాడ శివనాగపురిలో శివ లింగ జీర్ణోద్ధరణ, పునఃప్రతిష్టాపన ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు, ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. పోచమ్మవాడలోని శివ నాగేంద్ర దేవాలయం వద్ద గల శివలింగం జీర్ణోద్ధరణ, పునః ప్రతిష్టాపన కార్యక్రమానికి 20, 21 తారీకున , శ్రీకారం చుట్టినట్లు వారు తెలిపారు. పురోహితులు బ్రహ్మశ్రీ దుద్దిల్ల మారుతి శర్మ, మంత్రపురి వైదిక బృందం ఆధ్వర్యంలో ఈ ఉత్సవాల నిర్వహణ జరుగుతుందని, రెండు రోజుల పాటు జరిగే ఈ ఉత్సవాల్లో మంథని పట్టణ ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పరమశివుని కరుణా కటాక్ష ఆశీస్సులు పొందాలని వారు కోరారు.

# పట్టబద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ గెలుపుకు సహకరించాలి

**ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

ధర్మపురి ప్రభాతవార్త:



త్వరలో జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రుల తరుపున పోటీ చేస్తున్న నరేందర్ రెడ్డి గెలుపుకు యువకులు,పట్టబద్రులు సహకరించాలని ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. మెదక్ ,నిజామాబాద్, ఆదిలాబాద్ ,కరీంనగర్ పట్టభ ద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ మద్దతిస్తున్న నరేందర్‌రెడ్డికి మద్దతుగా మండలంలోని జైన, దొంతాపూర్, ఆరేపల్లి గ్రామాల్లో లక్ష్మణ్ కుమార్ మంగళవారం కాంగ్రెస్ నాయకులతో కలిసి ప్రచార నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగులకు నిరాశ కల్పించిందని, వారిపట్ల పూర్తిగా నిర్లక్ష్యం వాయించిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక ఏడాది కాలంలోనే సుమారు 50 వేలకు పైగా ఉద్యోగాలు ఇవ్వడం జరిగిందని , అన్ని వర్గాల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. రాబోయే ఎన్నికల్లో నరేందర్ రెడ్డి కి మద్దతు తెలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సంగనబట్ల దినేష్, చిలుముల లక్ష్మణ్, కుంట సుధాకర్ ,మధు సూదన్ రెడ్డి, శివకుమార్ పాల్గొన్నారు.

# ఆరోపణలు, విమర్శలు చేస్తే సమస్యలు పరిష్కారం కావు

గోదావరిఖని, ప్రభాతవార్త:

ఎఐటియుసిపై హెచ్ఎంఎస్ నాయకుడు రియాజ్ అహ్మద్ అనవసరపు ఆరోపణలు చేస్తున్నారని, ఎఐటియుసిపై ఆరోపణలు, విమర్శలు చేస్తే సింగరేణిలో సమస్యలు పరిష్కారం కావని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి, ఆర్జీ 1 బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం అన్నారు. మంగళవారం గోదావరిఖని భాస్కర్ రావు భవన్‌లో జరిగిన ఎఐటియుసి ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడారు. సింగరేణిలో గుర్తింపు సంఘంగా గెలిచిన తరువాత ఎఐటియుసి బాధ్యతగా వ్యవహరిస్తూ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తుందని, ఎఐటియుసి నాయకులు సింగరేణిలో ఫ్రీ మస్టర్లు ఎవరు తీసుకోవడం లేదని, ఎఐటియుసి నాయకులు అందరు విధులు నిర్వహిస్తూ గనులపై కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నారని అన్నారు. ఎఐటియుసిపై చౌకబారు మాటలు విమర్శలు మానుకోవాలని వారు సూచించారు. ఈ



సమావేశంలో ఎఐటియుసి నాయకులు తాళ్ళపెల్లి మల్లయ్య, చెప్యాల మహేందర్ రావు, వొడ్నాల మల్లయ్య, గాండ్ల కుమార్, సిరిసిల్ల మల్లేష్, జెరిపోతుల దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

# రాముల పల్లెలో కుల బహిష్కరణపై బాధితుల ఆవేదన

ప్రభాతవార్త ఎలిగేడు:



ఎలిగేడు మండలం రాముల పల్లె గ్రామానికి చెందిన పలమార్ కొమురయ్య మా కుటుంబాన్ని మా సామాజిక వర్గం కుల పెద్దలు కుల బహిష్కరణ చేసి మమ్మల్ని మనోవేదనకు గురి చేస్తున్నారని వాపోయారు ఓ భూ వివాదంలో తన కొడుకుకు సంబంధం ఉందని కుల పెద్ద బెదిరించి మాతో ఎవరు మాట్లాడకుండా కట్టడి చేశారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు మల్లన్న పట్నాలు వేసుకోవడానికి బంధువులను పిలిపించుకున్న పట్నాలు వేసే ఒగ్గు కళాకారులను వాళ్లను కులము నుండి బహిష్కరించామని వాళ్లకు పట్నాలు వేయవద్దని బొగ్గు కళాకారులను బెదిరిస్తున్నారని వారు పట్నాలు వేయకుండానే వెళ్లిపోయారన్నారు మా పొలం పనుల గూడా ఎవరూ రావడం లేదని కొమురయ్య కొమురయ్య కుటుంబ సభ్యులు కన్నీటిపర్వతం అయ్యారు కొమురయ్య కుటుంబ సభ్యులతో ఎవరైనా మాట్లాడితే పదివేల జరిమానా విధిస్తామని కులంలో ఇంటింటికి తిరిగి చెప్పారని అధికారులు స్పందించి మా సమస్యను పరిష్కరించాలని కోరారు

# రాష్ట్ర స్థాయి కరాటే పోటీల్లో బాలికలకు బంగారు పతకాలు

కోనరావుపేట, ప్రభాతవార్త:



రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో అత్యంత ప్రతిభ కనబ రిచి బాలికలు బంగారు పతకాలు సాధించినట్లు ఒకినవా మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఇన్ స్ట్రక్టర్ మంగళగిరి శ్రీనివాస్ తెలిపారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో నిర్వహించిన రాష్ట్రస్థాయి ఆల్ స్టైల్ కరాటే, కుంగ్ ఫు పోటీల్లో కోనరావుపేట మండలం బావుసాయిపేట ప్రభుత్వ జెడ్పి ఉన్నత పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. ఈ పోటీల్లో నలుగురు బాలికలు బంగారు పథకాలు సాధించారు.సీనియర్ కటా విభాగంలో భూక్య గంగాదేవి గోల్డ్ మెడల్, ఎస్.కె సల్మా గోల్డ్ మెడల్, జూనియర్ కటా విభాగంలో జంగం శివాని గోల్డ్ మెడల్, హర్షినిలు గోల్డ్ మెడలు సాధించారు. గోల్డ్ మెడల్ సాధించిన విద్యార్థినులను పాఠశాల హెచ్ఎం చంద్రశేఖర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఫిరోజ్ పాషా, కరాటే ఇన్ స్ట్రక్టర్ శ్రీనివాస్, ఉపాధ్యాయులు, అభినందించారు.

# వేములవాడ రజక సంఘం ఆధ్వర్యంలో పోచమ్మ బోనాల పండగ

వేములవాడ రూరల్ ప్రభాతవార్త:

వేములవాడ రజక సహకార సంఘం ఆధ్వర్యంలో బద్ది పోచమ్మ అమ్మ వారి బోనాలు సమర్పించారు .వేములవాడ రజక సహకార సంఘం మహిళలు నెత్తిన బోనం ఎత్తి డప్పు చప్పుల మధ్య అమ్మవారికి బోనాలు సమర్పించి, మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరి పై వుండాలని కోరారు, అలాగే రేపు శ్రీశ్రీ భవాని మడేలేశ్వర స్వామి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని తెలిపారు, ఈ కళ్యాణంలో ప్రజలందరూ పాల్గొని స్వామి కృపకు పాత్రులు కాగలరని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ ఇప్పపుల అజయ్, సంఘం సభ్యులు ,మహిళలు పాల్గొన్నారు .

# వేములవాడ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు మిస్సైల్స్ పై అవగాహన

వేములవాడ రూరల్ ప్రభాతవార్త:



వేములవాడ ఉన్నత పాఠశాల విద్యార్థులకు కలాం ఇన్స్టిట్యూట్ ఆఫ్ యూత్ ఎక్సలెన్స్ ఆధ్వర్యంలో డి ఆర్ డి ఓ ఆధ్వర్యంలో తయారుచేసిన మిస్సైల్స్ సాటిలైట్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారుఈ సందర్భంగా మిస్సైల్స్ తయారీ వాటి ఉపయోగాలు అందులో వాడే సాంకే తిక పరికరాలపై అలాగే సాటిలైట్ సేవలపై విద్యార్థులకు అవగాహన చేశారు. శాస్త్ర సాంకేతిక అంశాలపై విద్యార్థులు అవగాహన పెంచుకొని భావి భారత శాస్త్రవేత్తలు కావాలని విద్యార్థులను ఉపాధ్యాయులు కోరారు




# బాధిత కుటుంబానికి 12వేల రూపాయలు అంద జేత

ఎండపల్లి,ప్రభాతవార్త:



మండలంలోని పడకల్ గ్రామానికి చెందిన వడ్కాపురం జెన్నమ్మ కుమారుడు శ్రీనివాస్ గత తొమ్మిది నెలల క్రితం మృతి చెందిన విషయం తెలిసిందే ప్రథమ వర్ధంతి సందర్భంగా వారి కుటుంబ సభ్యుల ఆర్థిక స్థితిగతులు తెలుసుకొని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పొనుగోటి శ్రీనివాసరావు (బాపు) తక్షణ ఆర్థిక సహాయంగా 5000 రూపాయలు అందించడం జరిగింది. వారితో పాటు పోలాడి కిషన్ రావు 2000, పేరాల శ్రీపతిరావు 1000, తూకుంట్ల వసంతరావు 1000, బద్దెనపల్లి లచ్చయ్య 1000,గాదే విజయకుమార్ 1000,,కంది విష్ణు 1000 రూపాయల్ని, తాజా మాజీ సర్పంచ్ , కంది లావణ్య విష్ణు వడకాపురం లక్ష్మణ్ వడకాపురం అశోక్ వడ కాపురం అంజయ్య సమక్షంలో తల్లి జెన్నమ్మ బార్య శ్యామలకు అందించారు, కాగా బాధిత కుటుంబానికి అండగా నిలిచి ఆర్థిక సహాయం అందించడం పట్ల కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

# ఈనెల 20న ఇటిక్యాల్‌లో ఉచిత కంటి వైద్య శిబిరం

రాయికల్ ప్రభాతవార్త :

రాయికల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఈనెల 20తేదీ గురువారం రోజున ఇటిక్యాల గ్రామంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు రాయికల్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు మచ్చ శేఖర్ తెలిపారు.కరీంనగర్ రేకుర్తి కంటి వైద్యులు శిబిరానికి హాజరై కంటి పరీక్షలు చేసి మోతే బిందు ఆపరేషన్ అవసరమైన వారిని గుర్తించి రేకుర్తి కరీంనగర్ కంటి వైద్య హాస్పిటల్ లో కంటి ఆపరేషన్ చేయనున్నట్లు తెలిపారు.ఇట్టి శిబిరం రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో ఉదయం 9 గంటల 30 నిమిషాల నుండి మధ్యాహ్నం 2 గంట వరకు నిర్వహించబడుతుందని పేర్కొన్నారు. శిబిరానికి వచ్చేవారు తెల్ల రేషన్ కార్డు,ఆధార్ కార్డు, ఫోన్ నెంబర్ తీసుకురావాలని తెలిపారు. సమాచారం కొరకు ప్రోగ్రాం చైర్మన్ కొమ్ముల ఆది రెడ్డి 9441057050, కో చైర్మన్ బొడ్గం అంజిరెడ్డి 9949681986, కనపర్తి శ్రీనివాస్ 9849366019, మండలోజు శ్రీనివాస్ 9949325389 చరవాణిలో సంప్రదించాలని తెలిపారు.

# పలు రైస్ మిల్లులలో సెస్ అధికారుల ఆకస్మిక తనిఖీలు

వేములవాడ రూరల్ ప్రభాతవార్త:



రైస్ మిల్ ల యాజమాన్యాలు 125 హెచ్ పి కన్నా ఎక్కువగా విద్యుత్తు ఉపయోగిస్తే రైస్ మిల్ పై చర్యలు తీసుకుంటామని సెస్ తిని, విజిలెన్స్ అధికారి స్రవంతి తెలిపారు. రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణ పరిసరాలలో ఉన్న రైస్ మిల్లుల ను పట్టణ సెస్ తిని సిద్ధార్థ తో కలిసి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నిబంధనలకు విరుద్ధంగా రైస్ మిల్లులో విద్యుత్ వినియోగిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే రైస్ మిల్లులో వినియోగిస్తున్న మోటార్స్, ఇతర పరికరాల వివరాలను సేకరించారు. ఈ తనిఖీలలో సెస్ సిబ్బంది పాల్గొన్నారు

# లక్షల్లో అదాయం, సౌకర్యాలు శూన్యం

**-రాజారాంపల్లి వార సంతలో ప్రజలకు తప్పని ఇక్కట్లు**
**-రోడ్డు మీద వార సంత ఏర్పాటుతో ట్రాఫిక్ కు అంతరాయం**
**-సంతలో కనీస సౌకర్యాలు కల్పించాలని కోరుతున్న ప్రజలు**

ఎండపల్లి ప్రభాతవార్త:



జిల్లా లోనే అతి పెద్ద సంతల్లో ఒకటిగా మండలంలోని రాజారాంపల్లి వార సంతకు ప్రత్యేక గుర్తింపు ఉన్నది ప్రతి మంగళ వారం జరిగే వార సంతకు మూడు జిల్లాల పరిధిలోని ప్రజలు,వివిధ మండలాల నుంచి వ్యవసాయ ఉత్పత్తులు, కూరగాయలు,ఫలసాయాన్ని విక్రయించేందుకు ఈ సంతకే వస్తుంటారు. అలాగే ఆయా మండలాల నుంచి చిరువ్యాపారులు, వినియోగ దారులు ఈ సంతకే వస్తారు.ఆదాయం ఘనంగా ఉన్న కనీస సౌకర్యాలు శూన్యం గా కనిపిస్తున్నాయి,ఇంతటి ప్రాధాన్యం ఉన్న సంతలో కనీస సౌకర్యాలు లేవు. వ్యాపారులకు శాశ్వత షెడ్లు, మంచినీటి సదుపాయం, మరుగుదొడ్లు లేకపోవడంతో అటు చిరు వ్యాపారులకు,వినియోగ దారులకు ఇబ్బందులు తప్పడం లేదు. పార్కింగ్ సౌకర్యం లేక ట్రాఫిక్ సమస్య లు ఎదురవుతున్నాయి. చిరు వ్యాపారులు చిన్న చిన్న కవర్లు వేసుకొని తాత్కాలిక దుకాణాలను ఏర్పాటు చేసు కున్నారు. అన్ని రకాల వస్తువులతో పాటు కూర



గాయలు కూడా లభిస్తాయి. నిల్వ చేసుకోవడానికి సదుపాయం లేక సంతలో విక్రయిం చగా మిగిలిన సరుకును తిరిగి తీసుకువెళ్లడానికి వ్యాపా రులు, ఇబ్బం దులు పడు తున్నారు. అలాగే సంతకు ప్రత్యేక స్థలంలో కాకుండా రోడ్డు పై దుకా ణాలను ఏర్పాటు చేస్తుండడంతో ట్రాఫిక్ సమస్య ఎదురవుతోంది. ఆదాయం లక్షల్లో వసూలు చేస్తున్న పంచాయతీ అధికారులు కనీస వసతులు కల్పించడానికి చర్యలు తీసుకోవడం లేదని పలువురు విమర్శిస్తున్నారు.తాత్కాలిక షెడ్లు లేకపోవడంతో వర్షాలు కురిసినప్పుడు ,ఎండలకు తాము చాల ఇబ్బందులు పడుతున్నామని, అలాగే వర్ష కాలంలో అయితే కురిసే వర్షాలకు సంత ప్రాంగణం బురద మయంగా మారడంతో వినియోగదారులు కూడా రావడం లేదని వ్యాపారులు వాపోతున్నారు. కనీస సదుపాయాలు లేకపోవడంతో వ్యాపారులు, వినియోగదారులు ఇబ్బందులు పడుతున్నారు,

ఎండలో ఎండుతూ, కూర గాయల వ్యాపారం చేస్తున్నాం,పంచాయతీ అధికారులు కనీస సౌకర్యాలు అయిన షెడ్స్,ఏర్పాటు చేసి, తాగు నీటి వసతి తాత్కాలిక శౌచాలయాలు ఏర్పాటు చేస్తే బాగుండు.

**సుగుణ,లక్ష్మి**
**రాజారంపల్లి,రాజక్కపల్లి,**
**(కూరగాయల చిరు వ్యాపారులు)**

నిత్యం ప్రతి వారం, సంతకు రావడం జరుగుతుంది,ఇక్కడ నాణ్యమైన,కూరగాయలు ,మన్నిక కలిగిన ప్రజలకు అందుబాటు ధరల్లో మేకలు లభిస్తాయని నమ్మకంతో సంతకు రావడం జరిగింది,వేసవి కాలంలో నైన కనీసం తాగు నీటి సౌకర్యం ,శౌచాలయాలు ఏర్పాటు చేస్తే బాగుంటుంది.

**-భూసారపు శంకరయ్య,(గుల్లకోట)**



నేను ఇటీవలే మండల ఎంపిడిఓ గా అదనపు బాధ్యతలు చేపట్టడం జరిగింది, ఉన్నతాధి కారుల సూచన మేరకు వ్యాపారు లకు, సంతకు వచ్చే వినియోగ దారులకు ఇబ్బందులు కలగకుండా త్వరలోనే తాత్కాలిక సౌకర్యాలు కల్పించే విధంగా అన్ని రకాల ఏర్పాట్లు చేయుటకు ప్రయత్నం చేస్తాం.


**-నరేష్, ప్రత్యే కాధికారి ఎంపిడిఓ ఎండపల్లి.**

# అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు

**రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:





ప్రభుత్వ లక్ష్యాలను అధికారులు కట్టుదిట్టంగా అమలు చేయాలని రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి అన్నారు.మంగళవారం రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి ప్రభుత్వ కార్యక్రమాల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జగిత్యాల జిల్లా కలెక్టర్ తీ.సత్య ప్రసాద్ కలెక్టరేట్ నుండి పాల్గొన్నారు త్రాగు నీటి సరఫరా, రబీ పంటలకు సాగు నీరు , డిమాండ్ కు అనుగుణంగా విద్యుత్ సరఫరా, రేషన్ కార్డుల దరఖాస్తుల ధ్రువీకరణ, రైతు భరోసా పథకాల అమలు పై ముఖ్య కార్యదర్శి సుదీర్ఘంగా చర్చించి కలెక్టర్లకు పలు సూచనలు జారీ చేశారు. విద్యుత్ పై రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి మాట్లాడుతూ, గత సంవత్సరం మార్చి నెలలో వచ్చిన అత్యధిక విద్యుత్ డిమాండ్ 15 వేల 623 మెగా వాట్లు ప్రస్తుతం ఫిబ్రవరి మాసంలోనే వస్తుందని అన్నారు. 17 వేల మెగా వాట్ల పీక్ డిమాండ్ వచ్చిన సరఫరా చేసే విధంగా ఏర్పాట్లు జరిగాయని సీఎస్ తెలిపారు. వ్యవసాయం, గృహాలు, పరిశ్రమలకు నిరంతరాయ విద్యుత్ సరఫరా కొనసాగాలని, అవసరమైన మేర విద్యుత్తు అందుబాటులో ఉన్నందున ఎక్కడ ఎటువంటి లోటు రావడానికి వీలు లేదని సిఎస్ పేర్కొన్నారు. సబ్ స్టేషన్ వారిగా అదనపు విద్యుత్ పంపిణీ తట్టుకునేలా నూతన విద్యుత్ లైన్లు, ట్రాన్స్ ఫార్మర్ ల ఏర్పాటు పనులను ఫిబ్రవరి నెల వరకు పూర్తవుతున్నాయని సీఎస్ పేర్కొన్నారు. విద్యుత్ సరఫరా అంశంలో స్థానికంగా ఏవైనా ఇబ్బందులు ఎదురైతే వెంటనే పరిష్కరించాలని, డిమాండ్ మేరకు విద్యుత్ సరఫరా లో ఇబ్బందులు ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకుని రావాలని సి.ఎస్ కలెక్టర్లకు సూచించారు. ఫీడర్ల వద్ద సమస్యతో గత సంవత్సరం కొన్ని ఇబ్బందులు ఎదురయ్యాయని,ఈ సంవత్సరం ఆ పరిస్థితి రాకుండా చూసుకోవాలని అన్నారు. మిషన్ భగీరథ, పట్టణాలలో అమృత్ క్రింద చేపట్టిన త్రాగు నీటి స్కీం, ఇతర త్రాగు నీటి స్కీంలకు, ఆసుపత్రులకు, వ్యవసాయ ఫీడర్లకు నిరంతరాయ సరఫరా ఉండే విధంగా ప్రత్యేకంగా పరిరక్షించాలని అన్నారు. జిల్లా కలెక్టర్లు తమ పరిధిలోని సబ్ స్టేషన్లను ఆకస్మిక తనిఖీ చేస్తూ, అక్కడ పరిస్థితులను పరిశీలిస్తూ ఉండాలని సి ఎస్ అన్నారు. రైతు భరోసా పై సీఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ, వ్యవసాయ యోగ్యమైన భూమికి రైతు భరోసా పథకం అమలుకు ప్రభుత్వం నిర్ణయించిందని, ఇప్పటి వరకు 3 ఎకరాల వరకు రైతులకు ఎకరానికి 12 వేల రూపాయలు చొప్పున పెట్టుబడే సహాయం అందిందని, 63 పట్టాదారులు సహాయం పొందారని అన్నారు.యాసంగి పంటకు అవసరమైన ఎరువులు సంపూర్ణంగా అందుబాటులో ఉన్నాయని, జిల్లాలలో ప్రతి మండలంలో అవసరమైన ఎరువుల స్టాక్ ఉండే విధంగా కలెక్టర్ పర్యవేక్షించాలని అన్నారు. యాసంగి సాగు నీటి సరఫరా పై సీఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ,. ఆన్, ఆఫ్ విధానంలో చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని, నిర్దిష్ట ప్రణాళిక ప్రకారం సాగు నీరు రైతులకు అందాలని, ప్రతి నీటి చుక్కను వినియోగిం చుకోవాలని అన్నారు. ఎస్సారెస్పీ సాగు నీరు అందే కరీంనగర్, పెద్దపల్లి, వరంగల్ సూర్యాపేట, మహబూబాద్ జిల్లాలలో కలెక్టర్లు ప్రత్యేక శ్రద్ధ వహించి రాబోయే మూడు వారాలపాటు అప్రమత్తంగా ఉంటూ పంటలు కాపాడేందుకు కృషి చేయాలని అన్నారు.వేసవి కాలంలో త్రాగునీటి సరఫరా పై సిఎస్ శాంతి కుమారి సమీక్షిస్తూ, మిషన్ భగీరథ ద్వారా 25 వేల హాబిటేషన్స్ కు త్రాగు నీటి సరఫరా చేస్తున్నామని అన్నారు. మిషన్ భగీరథ ఇబ్బందులు ఉన్న గ్రామాలలో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ నుండి అదనపు కలెక్టర్ బి ఎస్ లత, డిఆర్డిఓ, రఘు వరుణ్ ఇన్చార్జి డిపిఓ మధన్ మోహన్ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**-ఎమ్మెల్యే విజ్జన్న**

ఓదెల ప్రభాతవార్త:



ఓదెల మండల కేంద్రంలో మారుతీ ఫంక్షన్ హాల్ లో మంగళవారం నిర్వహించిన ఉమ్మడి మెదక్, నిజామాబాద్,ఆదిలాబాద్, కరీంనగర్ పట్టభద్రుల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి "అల్ఫోర్స్" డా. వూట్కూరి నరేందర్ రెడ్డి గెలుపు కోసం ఓదెల మండల స్థాయి కాంగ్రెస్ పార్టీ నాయకులు, పట్టభద్రులతో సమీక్షా సమావేశం నిర్వహించి దిశ నిర్దేశం చేసిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ ప్రతి ఒక్క పట్టభద్రునికి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ అభివృద్ధి పథకాలను వివరించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి ఓటు వేసే విధంగా ఇంటి ఇంటికి తిరిగి ప్రచారం నిర్వహించాలని సూచించారు. సంవత్సరం కాలంలోని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యువతకు అందించిన ఉద్యోగాలు రానున్న రోజుల్లో చేపట్టబోయే కార్యక్రమాలను క్లుప్తంగా వివరించి కాంగ్రెస్ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారుఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు చీకట్ల మొండయ్య , ఆకుల మహేందర్ ,జైపాలు రెడ్డి, గుండేటి ఐలయ్య యాదవ్, గోపు నారాయణ రెడ్డి, అంబాల కొమురయ్య, బోడకుంట చిన్నస్వామి, బోడగుంట శంకర్, అంకం రమేష్, పడాల రాజు, రెడ్డి రజినీకాంత్, బొంగుని శ్రీనివాస్ గౌడ్, పుప్పాల శంకర్, చొప్పరి రాజయ్య, రాగిడి రవీందర్ రెడ్డి, తిప్పారం సంపత్,గోపతి సదానందం, రాపర్తి మల్లేష్, చింతం కుమారస్వామి, కట్కూరి సమ్మిరెడ్డి, నాగపూర్ రవి, వంగ శ్రీనివాస్, తీర్థాల వీరయ్య, మార్కా సతీష్, మీనుగు సంతోష్, రాచర్ల రాకేష్, సిరిశెట్టి రాహుల్, కంకణాల భాస్కర్ రెడ్డి, గోలి లింగారెడ్డి, తిప్పారపు ప్రభాకర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, పట్టభద్రులు మరియు యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మహాశివరాత్రి జాతరకు రావాలని సిఎంకు ఆహ్వానం

వేములవాడ, ప్రభాతవార్త.



ఈ నెల 26న వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో జరగనున్న మహాశివరాత్రి జాతర ఉత్సవాలకు రావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఆలయ అర్చకులు ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి ఆలయ పండితులు వేదోక్త ఆవీర్వచనం చేసి, స్వామివారి ప్రసాదాన్ని, జాతర ఆహ్వాన పత్రికను అందజేశారు. మూడు రోజుల పాటు జరిగే ఉత్సవాల గురించి ఎమ్మెల్యేను అడిగి తెలుసుకున్నారు. భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలని సూచించారు. ఆలయ విస్తరణ పనులపై సిఎం ఆరా తీశారు. పనులు టెండర్ దశలో ఉన్నాయని ఎమ్మెల్యే తెలిపారు. మహాశివరాత్రి తర్వాత రోడ్ల వెడల్పు సంబంధించి భూ సేకరణ కోసం నిధులు విడుదల చేయాలని ముఖ్యమంత్రి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. జాతరకు వచ్చే భక్తులకు మొగ్గైన సౌకర్యాలు, క్యూలైన్‌లో రద్దీ తదితర అంశాలలో జాగ్రత్తలు తీసుకోవాలని ఎమ్మెల్యేకు, అధికారులకు సూచించారు. ఎమ్మెల్యే వెంట వేములవాడ ఆలయ ఈవో వినోద్ రెడ్డి, ఏఈఓ శ్రీనివాస్, అర్చకులు చంద్రగిరి శరత్, చందు, మామిడిపల్లి శరత్, వెంకన్న తదితరులున్నారు.